ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

ఆదివారం 4 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 108 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

ముమ్మందు ఆర్థిక

సవాళ్లు తప్పదు

అంతా బాగుందనుకుంటే ప్రమాదమే

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

2





2

10నుండి బతుకమ్మ వేడుకలు

- 18వరకు అత్యంత వైభవంగా నిర్వహణ
- రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సంజరు జాజు వెల్లడి
- బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష



ఆకాశంలో ఆపద్బాంధవుడు

34 వేల అడుగుల ఎత్తులో ఒక్కసారిగా కలకలం

కాక్‌పిట్‌లోనే కెప్టెన్‌పై కో-పైలట్ దాడి

14 వేల అడుగులకు పైగా విమానం పతనం

గాయాలతోనే ప్రాణాలు కాపాడేందుకు కెప్టెన్ పోరాటం

తలుపు తెరిచిన క్షణం.. ప్రయాణికుల సాహసం

34 వేల అడుగుల ఎత్తు.. కింద వేల అడుగుల లోతు.. విమానంలో 174 మంది. అంతా ప్రశాంతంగా సాగిపోతున్న వేళ.. కాక్‌పిట్ నుంచే మువ్వు మొదలైంది. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ FZ1073లో చోటుచేసుకున్న ఈ ఘటన.. వందల ఋుండిని ప్రమాదం అంచుల దాకా తీసుకెళ్లింది.

- హైదరాబాద్ బ్యూరో, అక్టోబర్ 3 (సింగిడి)

2



పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి

సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 3 (సింగిడి)

2

వదంతులు నమ్మొద్దు

హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తా

తుంగతుర్తి నియోజకవర్గానికి మారను

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

2



శానిటరీ నుండి పండ్లమ్మేటోళ్లదాకా..

దేవుడు మినహా అందరినీ బాదుడే..!

కార్మికులను వదల్లే.. కాంట్రాక్టర్లనూ విడువలే

స్థాయిని బట్టి వసూళ్లు

సాటి సభ్యుల్లోనూ బాధితులు

కోల్ సిటీ 'కలం'కితుడి అసాంఘిక పర్వం

అసమ్మతి ఉంటుందా..?

కూల్ గ్లాస్‌తో కూల్ అవుతుందా..?

క్లబ్బు పేరుతో గబ్బు పనులు-2



దోపిడి దొంగలు ఖంగుతినేలా, బిచ్చగాడు సైతం సిగ్గుపడేలా ఉన్నవి ఆ 'కలం' ముసుగుదారుని చర్యలు. బ్లాక్‌మెయిల్,బెదిరింపులో డాక్టరేట్ ను మించి ప్రతిభ కనబడుతోంది. ఒక్కో బాధితుని ఆవేదన వింటుంటే బందిపోట్లు సైతం ఇతని కన్నా ఎంతో బెటర్ అనే భావన కలుగుతోంది.డైనేజీ శుభ్రం చేసే పారిశుధ్య కార్మికుని నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు,సామాన్యుని నుండి ప్రజాప్రతినిధి వరకు ఏదో ఒ రకంగా అందరూ ఇతని బాధితులే నట. ఒకే ఒక్క కథనంతో వెలుగులోకొస్తున్న ఇతని అనేక ఆగడాలు. విలేకరి ముసుగులో సాగించిన అడ్డదారి వ్యవహారాలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.మొత్తంగా అక్కడి ప్రజల అమాయకత్వం,నేతల మంచితనం అతన్ని అత్యంత అసాంఘిక శక్తిగా మార్చాయి. ప్రస్తుత పరిస్థితుల రీత్యా పోలీసు,ఐటీ తదితర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలన్నీ ఇతనిపై ఫోకస్ చేయాల్సిన అవసరం అనివార్యంగా మారింది.

12

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2 (సింగిడి)

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

ఈవీఎంల పూర్తిగా దుర్వినియోగం జరిగింది



2

లోక్ సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి

కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (సింగిడి)





ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌తో

మంత్రుల ప్రయాణం

డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు

బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు

జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం

2

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ–మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు.

- హైదరాబాద్, అక్టోబర్ 3 (సింగిడి)



ఆసియా క్రీడల్లో భారత్ జోరు

21 స్వర్ణాలు సహా 85 పతకాలు

4వ స్థానంలో నిలిచిన భారత్

చివరిరోజూ భారత్ పథకాల పంట

హాకీలోనూ 'డబుల్ గోల్డ్' కైవశం

పురుషుల స్వర్ణం కూడా కైవసం

ఫైనల్‌లో మలేషియాపై విజయం

ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు

రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్-10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్-5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు.


- న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (సింగిడి)

2

ఆ చావులతో తల్లడిల్లుతున్న పల్లెలు

అమ్మ ఇక లేదంటూ అమాయకంగా చెప్పున్న పిల్లలు





పట్టణ రొదకు దూరంగా ఉంటూ నిశ్శబ్దంగా కాలం వెళ్లదీసే ఆ పల్లెల్లో ఇప్పుడు తీవ్ర విషాదం నెలకొంది. ఏ బస్టీ వాసులను కదిలించినా కన్నీళ్లే కనిపిస్తున్నాయి. మంచిర్యాల,మందమర్రిల నుండి తూర్పు దిశగా పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉండే గుడిపల్లి, వెంకటాపూర్, పొన్నారం గ్రామాల్లో ఇప్పుడు స్మశాన నిశ్శబ్దం నెలకొంది.ఏడు రోజుల క్రితం అనూహ్యంగా ఆటో,లారీ ఢీకొన్న సంఘటనలో ఆ గ్రామాలకు చెందిన ఆరుగురు చనిపోయారు.మరో మహిళ చావు బతుకుల్లో ఉంది. త్వరలో పెళ్లి చేసుకోబోతున్న ఓ యువతి, ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఓ లక్ష్మి, పెద్దమ్మ ఇంట్లో ఉంటూ పని చేసుకుంటున్న సోనియా, పిల్లలకు మంచి చదువులకు ఉపయోగపడతా నంటూ పనికి వెళ్తున్న ఓ దివ్య జ్యోతి.. ఇలా ఎన్నో ఆశలతో కలలు గన్న వారు నడిరోడ్డుపై విగత జీవులయ్యారు. ఎవరిని కదిలించినా కన్నీటి పర్యంతమవుతున్న ఆ మరణాలపై 'సింగిడి' స్పెషల్ స్టోరీ.

(దుస్స శివప్రసాద్ బ్యూరో చీఫ్ - సింగిడి)

ఒక్కో కుటుంబానికి ఒక్కో వేదన.. ఉపాధి కోసం వెళ్లి తిరిగిరాని లోకాలకు..



నస్పూర్ ఆక్సిడెంట్ లో ఆరుకు చేరిన మృతులు.. విధి వైపరీత్యం

ఆటో, లారీ, ఆ డ్రైవర్లూ, మృతులు అంతా ఒకే ఊరి వారే

'ఇదేం శాపం దేవుడా' అంటూ రోదిస్తున్న గ్రామస్తులు

ఉపాధి కోసం వివిధ పనులు చేయడానికి ఇంటి నుంచి బయలుదేరిన ఆ మహిళలు మంచిర్యాల జిల్లా నస్పూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు.గత నెల 28న మంచిర్యాలలోని వివిధ షాపింగ్ మాల్స్‌లో పనిచేసేందుకు ఆటోలో బయలుదేరిన ఏడుగురు మహిళల్లో ఆరుగురు మృతిచెందగా.. మరో మహిళ చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నది.మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నారం, గుడిపల్లి, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన మహిళలు ఆటోలో వెళ్తుండగా.. నస్పూర్ గేటు వద్ద బైక్‌ను తప్పించుకునే క్రమంలో మంచిర్యాల నుంచి జైపూర్ వైపు వెళ్తున్న లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

మమ్మీ దేవుడి దగ్గరికి పోయిందంట..

రామటేంకి దివ్యవాణి (32) భర్త రాజ్ కుమార్ కూలి పని చేస్తుండటంతో కుటుంబానికి అండగా ఉండేందుకు మంచిర్యాలలోని ఓ మార్బుల్ షాపులో పనిచేసేది. ఇద్దరు పిల్లలు ఉన్నారు.దివ్యవాణి మృతిచెందిన విషయం పిల్లలకు వెంటనే చెప్పలేని పరిస్థితి. తల్లి కోసం ఎదురుచూస్తున్న చిన్నారులను ఓదార్చేందుకు తండ్రి... ఆమె మృత దేహాన్ని చూపించిన సమయంలో "మమ్మీ ఈరోజు ఎర్ర పౌడర్ వేసుకుని వస్తుంది రా.. ఏడవద్దు" అని చెప్పాడు."మమ్మీ అలిగి దేవుడి దగ్గరకు వెళ్లింది" అంటూ పిల్లలకు సమాధానం చెప్పాల్సి వచ్చింది.

పెళ్లి నిశ్చయమైన సుమలత.

వెంకటాపూర్ గ్రామానికి చెందిన తొగరి సుమలత తండ్రి రాజబాబుకు ఇటీవల గుండెకు చికిత్స జరిగింది. తల్లి కూలి పని చేస్తోంది. కుటుంబానికి అండగా సుమలత మంచిర్యాలలోని డి-మార్ట్‌లో పనిచేసేది. కాగా ఇటీవలే

...మిగతా 2లో

సీపీ సజ్జనార్‌కు

హైకోర్టు నోటీసులు

2

హైదరాబాద్, అక్టోబర్ 03 (సింగిడి):

హైదరాబాద్ భవానీనగర్ పోలీస్ స్టేషన్లో కస్టడీ వేధింపులపై తగిన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ ఆగస్టు 13న ఇచ్చిన ఆదేశా లను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ మహ్మద్ షానవాజ్ ఆలం హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.

ఆయుధాల చోరీ కేసులో

సంచలన విషయాలు

2

హైదరాబాద్, అక్టోబర్ 03 (సింగిడి)

సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో మల్లేష్ ద్వారా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10రోజుల పోలీస్ కస్టడీలో కీలక సమాచారాన్ని సేకరించి అధికారులు నేరాంగీకార వాంగ్మూ లాన్ని నమోదు చేశారు.

బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు

వైసీపీకి లేదు

2

వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఫైర్

అమరావతి, అక్టోబర్ 3 (సింగిడి):

వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన ధ్వజమెత్తారు.

జనరల్ న్యూస్ సింగిడి

ఆ చావులతో తల్లడిల్లుతున్న పల్లెలు

ఆమెకు పెళ్లి నిశ్చయమైంది. దీపావళి తర్వాత వివాహం జరపాలని కుటుంబ సభ్యులు భావించారు. ఇంతలోనే ప్రమాదం ఆ కుటుంబం ఆశలను చిద్రం చేసింది. ఇక తండ్రి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కూతురు మృతిచెందిన విషయం ఆయనకు వెంటనే చెప్పలేదు. ఆ బాధను గుండెల్లో దాచుకున్న కుటుంబ సభ్యులు ఆయన ముందు సాధారణంగా ఉండాల్సి వచ్చింది.

చిట్టక్క ఏది?

అగ్గ సౌందర్య (38) వెంకటాపూర్ (గుడిపల్లి) గ్రామానికి చెందినది. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఆమె తమ్ముడు శ్రీకాంత్‌తో ఉంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేది. "నా పిల్లలు చిట్టక్క ఏది అని అడుగుతున్నారు.వారికి ఏం చెప్పాలో తెలియడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశాడు.అరగంట క్రితమే నాతో మాట్లాడింది. తల్లిదండ్రులకు బియ్యం ఇవ్వాలని చెప్పింది. అంతలోనే మృతి చెందిన వార్త విన్నానంటూ కన్నీటిపర్యంతమయ్యాడు.

గృహప్రవేశానికి ముందే..

పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట లక్ష్మి (27) భర్తతో విడాకులు కావడంతో తల్లి వద్దే ఉంటూ ఓ షాపింగ్ మాల్‌లో పనిచేసేది.ఆమెకు మంజూరైన ఇంది రమ్మ ఇల్లు



స్లాబ్ వరకు పూర్తయింది. త్వరలో గృహప్రవేశం చేయాలని కుటుంబ సభ్యులు భావించారు. ఆ కల నెరవేరకముందే లక్ష్మి మృతిచెందడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొంది.

పెద్దమ్మ ఇంట్లో ఉంటూ.

కాసిపేట మండలం ధర్మారావుపేటకు చెందిన తోటపల్లి సోనియా మంచిర్యాలలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేసేది. రాకపోకలకు ఇబ్బంది కావడంతో పొన్నారం గ్రామంలోని పెద్దమ్మ ఇంట్లో ఉంటూ విధులకు వెళ్లేది.ఉపాధి కోసం సొంత ఊరికి దూరంగా ఉంటున్న సోనియా ఇలా ప్రమాదంలో మృతిచెందింది.

మూడు రోజుల్లోనే మృత్యువాత

ఆ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ. కుటుంబానికి చేదోడువాదోడుగా నీలవాలనే ఉద్దేశంతో సల్లూరి అనూష (20) ఓ షాపింగ్ మాల్‌లో ఉద్యోగంలో చేరింది. కొత్త ఉద్యోగంలో చేరి మూడు రోజులు కూడా కాలేదు. అంతలోనే నస్పూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఆమె జీవితాన్ని విషాదాంతం చేసింది. తీవ్రంగా గాయపడిన అనూష ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. గుడిపల్లికి చెందిన అనూష ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ఉద్యోగంలో చేరింది. కొత్తగా విధుల్లో చేరిన ఉత్సాహం కుటుంబంలో ఎంతో కొంత భరోసాను నింపింది. కానీ విధుల్లో చేరిన మూడో రోజే జరిగిన ప్రమాదం ఆ కుటుంబాన్ని తీరని విషాదంలోకి నెట్టింది.చేతికి వచ్చిన ఉద్యోగంతో కుటుంబానికి అండగా నిలుస్తుందనుకున్న తల్లిదండ్రులకు ఆమె మృతి కన్నీటినే మిగిల్చింది.

విధి ఘోర నాటకం.

ప్రమాదానికి గురైన ఆటో డ్రైవర్, మృతిచెందిన మహిళలు, లారీ డ్రైవర్.. వీరంతా ఒకే గ్రామానికి చెందినవారు. ఇలా



ఒకే గ్రామానికి చెందిన పలువురు ఒకే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. అంతర్ రాష్ట్ర రహదారులను కలుపుతూ ఉన్న హైవేపై ఆటో లారీ ఢీకొన్న సంఘటన నిజంగా విధి వైపరీత్యాన్ని గుర్తు చేస్తున్నది. లారీ,ఆటో ఒకే గ్రామానికి చెందినవి కావడం.., ఇద్దరు డ్రైవర్లు అదే గ్రామం వారవడం, చనిపోయిన వారంతా కూడా అదే గ్రామాల వారు కావడం, చివరికి ప్రమాదం జరిగినప్పుడు అక్కడ జమైన వారు సైతం ముందుగా అదే గ్రామానికి చెందినవారు కావడం నిజంగా విధి వైపరీత్యమేనని అందరూ చర్చించుకుంటున్నారు.

ఆరు కుటుంబాల్లో తీరని విషాదం

దివ్యవాణి పిల్లలకు తల్లి దూరమైంది.సుమలత కుటుంబానికి పెళ్లి వేడుక బదులు అంతిమ యాత్ర జరిగింది. సౌందర్య కుటుంబానికి తల్లిదండ్రుల స్థానంలో నిలిచిన అక్క దూరమైంది.లక్ష్మి కుటుంబానికి కొత్త ఇంటి గృహప్రవేశం కలగానే మిగిలింది.సోనియా కుటుంబానికి ఇరువై ఏళ్ల వయసులోనే కూతురిని కోల్పోయిన బాధ మిగిలింది.కుటుంబానికి చేదోడుగా ఉండాలనుకొని షాపింగ్ మాల్ లో డ్యూటీకి చేరిన అనూష మూడు రోజులకే మృత్యువాత పడింది. కుటుంబ అవసరాల కోసం ఉపాధికి వెళ్లిన ఈ మహిళల మరణంతో.. వారి కుటుంబాలకు మానసిక వేదనతో పాటు ఆర్థికంగా కూడా ఎంతో లోటు ఏర్పడింది. ఒకే ప్రాంతంలో వివిధ బస్తీలకు చెందిన వారు ఇలా ఒకేసారి మరణించడం ఆ కుటుంబాల్లో, గ్రామాల్లో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఇలా ఓ అనుకోని ప్రమాదం ఆ గ్రామాలలో ఆరని కంటతడిని మిగిల్చింది.



పరామర్శలేవీ..

చిన్న దానికి, పెద్ద దానికి పరామర్శల పేరిట.. పల కరింపుల పేరిట ఎగిరుకుంటూ పోయే ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు ఈ మృతుల కుటుంబాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మారుమూల గ్రామాలు కావడమో.., పట్టణాల్లో వచ్చినంతగా 'తమ పలకరింపులకు' పెద్దగా ప్రచారం రాదన్న ఆలోచనేమో గానీ ప్రముఖుల హడావిడి కనిపించడం లేదు. మృతుల కుటుంబాలు సైతం బాహాటంగానే ఈ విషయాన్ని చర్చించుకుంటున్నారు. కాస్త అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో, రోడ్ సైడ్ ప్రాంతాల్లో బర్త్‌లకు, శారీ ఫంక్షన్లకు,తద్దినాలకు హాజరయ్యే ప్రముఖులు, పాడెమోసి డప్పుకొట్టి తెగ హడావిడి చేసే నాయకులు ఈ పల్లెల మృతుల కుటుంబాల పట్ల అవలంబిస్తున్న వైఖరి అందరూ గమనిస్తున్నారు.



ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌తో

మంత్రుల ప్రయాణం

ఈ సందర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాంబో పాస్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

10 నుండి బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 3 (సింగిడి):

తెలంగాణా సంస్కృతీ ప్రత్యేకత గాంచిన బతుకమ్మ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజరు జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ఈనెల 18 వ తేదీన సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని ట్యాంక బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సిఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు.

బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈసారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్, సీపీ హైదరాబాద్ వీసీ సజ్జనార్, పంచాయితీ రాజ్ కమిషనర్ దివ్య, జిహెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి, సీపీ మల్కాజిగిరి బి.సుమతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక), హైదరాబాద్ జోయెల్ డేవిస్, స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ముకుంద రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ షేక యాస్మీన్ బాషా, జలమండలి అశోక రెడ్డి, టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక, శిల్పారామం, సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎ. సర్సింహారెడ్డి, ప్రత్యేక అధికారి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (సింగిడి):

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిందన్నారు. భారత్‌లోనూ చాలాకాలంగా ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఇదే స్థిరత్వం మరో సమస్యకు దారి తీయొచ్చని ఆయన హెచ్చరించారు. చాలాకాలం ఎలాంటి పెద్ద సంక్షోభం రాకపోతే గతంలో ఎదురైన సమస్యలను ప్రజలు, సంస్థలు మర్చిపోతారని అన్నారు. దీంతో ఎక్కువ రిస్క్ తీసుకోవడం, భారీగా అప్పులు చేయడం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో సమస్యలు ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. అయితే వాటిని పూర్తిగా పరిష్కరించడానికి మాత్రం చాలా సమయం పడుతుందని చెప్పారు. అందుకే పరిస్థితులు బాగున్న సమయంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గతంలో నడిపించిన విధానాల్లో ఇప్పుడు మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక విభేదాలు పెరుగుతున్నాయని చెప్పారు. వాణిజ్య ఆంక్షలు, సరఫరా అంతరాయాలు కూడా తరచూ ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ మార్పులన్నీ ఒకదానితో ఒకటి కలిసి ప్రభావం చూపుతున్నాయని మల్హోత్రా అన్నారు. అందువల్ల కేంద్ర బ్యాంకులు కేవలం ద్రవ్యోల్బణం, ఆర్థిక స్థిరత్వంపైనే దృష్టి పెట్టకుండా ప్రపంచ పరిణామాలను కూడా గమనించాలని సూచించారు

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

దీనిపై జస్టిస్ టి. మాధవీదేవి విచారణ చేపట్టారు.పిటిషనర్ తరపు న్యాయ వాది వాదనలు వినిపిస్తూ ఎలాంటి క్రిమినల్ కేసులు లేకపోయినా పిటిషనర్ను ఆగస్టు 6న పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారన్నారు. దీనిపై కమిషనర్ తో సహా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారించిన కోర్టు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి ఒకవేళ ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ ఆగస్టు 13న కమిషనర్ ను ఆదేశించినా చర్యలు తీసుకో లేదన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి ప్రతివాది అయిన పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనారు నోటీసులు జారీ చేస్తూ విచారణను నవంబరు 6కు వాయిదా వేశారు.

వదంతులు నమ్మొద్దు

హైదరాబాద్, అక్టోబర్ 03 (సింగిడి):

తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. దీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి... తన నియోజకవర్గం మార్పుపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అంతమాత్రాన అక్కడి నుంచి పోటీ చేస్తాననడం అవాస్తవమని తెలిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణలో డిజైన్‌కు సంబంధించిన లోపాలుంటే, ఆ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అయితే, నిర్మాణ ఏజెన్సీల పరిధిలోకి వచ్చే సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని ఆయా సంస్థలే సొంత ఖర్చుతో సరిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు. "ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్లేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని, అందులో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ఢిల్లీలో విపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహిస్తారని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి కొన్ని వర్గాల ప్రజల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై యువతలో చైతన్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు

బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోవిందరావుతో కలిసి 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... బీసీలకు రాజ్యాధికారం దక్కకూడదనే ఉద్దేశంతోనే గతంలో వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై గతంలో కోర్టు తీర్పు ఇస్తే, దానిపై అప్పటి జగన్ ప్రభుత్వం ఎందుకు పోరాడలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు వైసీపీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోందని తెలిపారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. బీసీలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అని, తమది బీసీల పార్టీ అని అన్నారు. జగన్ అండ్ కో ఆటలు ఇకపై చెల్లవని హెచ్చరించారు.

ఆసియా క్రీడల్లో భారత్ జోరు

మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా.. మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్-10 కింద నిలిచింది. అయితే చివరి రెండు రోజుల్లో సీన్ మారిపోయింది. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించాయి. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు ఖాతాలో చేరాయి. భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.ఈసారి భారత హాకీ జట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం గెలుచుకుంది. పురుషుల జట్టు కూడా మలేసియాపై 5-1తో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల జట్లు స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఈ విజయాలతో రెండు జట్లూ 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్సుకు నేరుగా అర్హత సాధించాయి. క్రికెట్‌లోనూ పురుషులు, మహిళలు స్వర్ణాలు గెలిచి భారత్ ఖాతాలో పసిడి పతకాలు జమ చేశారు. కబడ్డీలోనూ ఇరు జట్లు స్వర్ణ విజేతలుగా నిలిచాయి. ఆర్చరీలో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. ఈ విభాగంలో ఐదు స్వర్ణాలు సహా మొత్తం 9 పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత రికర్వ్‌లో 17 ఏళ్ల కుమ్‌కుమ్ స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల్లో ఈ విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళగా నిలిచింది. మహిళల రికర్వ్ జట్టు కూడా తొలిసారి పసిడి పతకాన్ని అందుకుంది. నీరు ధండా షూటింగ్‌లో మహిళల ట్రాప్ విభాగంలో స్వర్ణం గెలిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్ వ్యక్తిగత స్వర్ణంతో మెరిసింది.భారత్‌కు అత్యధిక పతకాలు అందించింది అథ్లెటిక్సే. ఈ విభాగంలో 24 పతకాలు వచ్చాయి. ఒక స్వర్ణం, 9 రజతాలు, 14 కాంస్యాలు దక్కాయి. షూటింగ్‌లో 15, ఆర్చరీలో 9 పతకాలు లభించాయి. బాక్సింగ్, రెజ్లింగ్‌లో చెరో ఆరు పతకాలు వచ్చాయి. రెజ్లింగ్‌లో అమన్ శెహ్రావత్, సుజీత్ కల్కల్ స్వర్ణాలు సాధించగా.. లవ్లీనా బోర్గోహెయిన్, పర్వీన్ హూడా, అంకుశ్ పంఘాల్ బాక్సింగ్‌లో పసిడి పతకాలు గెలిచారు. గత ఆసియా క్రీడలతో పోలిస్తే ఈసారి భారత్ పతకాల సంఖ్య తగ్గింది. 2022 హాంగ్‌జౌ క్రీడల్లో 106 పతకాలు సాధించిన భారత్.. ఈసారి 85 పతకాలకే పరిమితమైంది. స్వర్ణాల సంఖ్య కూడా 28 నుంచి 21కి పడిపోయింది. ముఖ్యంగా షూటింగ్‌లో ఏడు స్వర్ణాల నుంచి మూడింటికి తగ్గాయి. అథ్లెటిక్సులో గతంలో ఆరు స్వర్ణాలు సాధించగా.. ఈసారి ఒక్క పసిడి మాత్రమే దక్కింది. రోయింగ్, బ్యాడ్మింటన్‌లోనూ పతకాలు తగ్గాయి. టెన్నిస్, ఈక్వెస్ట్రియన్‌లో ఈసారి ఒక్క పతకం కూడా రాలేదు. పతకాల సంఖ్య తగ్గినా.. ఈసారి పలువురు భారత క్రీడాకారులు వ్యక్తిగతంగా చరిత్ర సృష్టించారు. మహిళల హాకీ జట్టు నాలుగు దశాబ్దాలకు పైగా ఎదురుచూసిన స్వర్ణాన్ని అందుకుంది. ఆర్చరీ, గోల్ఫ్, షూటింగ్, రెజ్లింగ్‌లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. మొత్తంగా 20 క్రీడాంశాల్లో పతకాలు సాధించిన భారత్.. చివరి వరకు పోరాడి టాప్-5లో నిలిచింది. కొన్ని విభాగాల్లో వెనుకబడినా.. మరికొన్ని క్రీడల్లో సాధించిన అపూర్వ విజయాలు ఈ ఆసియా క్రీడలను భారత క్రీడాభిమానులకు ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా చేశాయి.

కాగా.. ఆసియా క్రీడల హాకీలో భారత పురుషుల జట్టు పసిడి విజేతగా అవతరించింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మలేషియాను 5-1 గోల్స్ తేడాతో చిత్తు చేసి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఈ విజయంతో భారత జట్టు వరుసగా రెండోసారి ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన జట్టుగా నిలవడమే కాకుండా, లాస్ ఏంజిల్స్ వేదికగా 2028లో జరిగే ఒలింపిక్సుకు నేరుగా అర్హత సాధించింది. ఆసియా క్రీడల చరిత్రలో భారత పురుషుల హాకీ జట్టుకు ఇది ఐదో స్వర్ణం కావడం విశేషం. జపాన్‌లోని గిఫు ప్రిఫెక్చురల్ గ్రీన్ స్టేడియంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఆట 11వ నిమిషంలోనే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అయితే, 14వ నిమిషంలో మలేషియా ఆటగాడు షెల్లో నిల్వీరియస్ ఫీల్డ్ గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. కానీ, ఆ తర్వాత భారత ఆటగాళ్లు మలేషియాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

ఆయుధాల చోరీ కేసులో

సంచలన విషయాలు

2009లో ఆర్మీ జవానుగా చేరినప్పటినుంచే ఆయుధాలు, మందు గుండు సామగ్రిపై మల్లేష్ శిక్షణ పొందాడు. మిలటరీ కంటోన్మెంట్లలోని ఆయుధాగారాలు బాధ్యతలు నిర్వహించడంతో ఆయుధాల గురించి పూర్తిగా అవగాహన ఉందని మల్లేష్ వివరించాడు. ఆయుధాల పట్ల అన్ని విషయా లను తెలుసుకుంటూ వాటి వాడకం పట్ల అప్పటినుంచే అవగాహన పెంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలోనే ఆయుధాలు చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను అమ్మి డబ్బు సంపాదించుకోవాలని అనుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు అమ్మేందుకు పథకం రచించాడు. ఆ

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మహాత్మాగాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 3(సింగిడి): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, సిబ్బంది ,తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్టీ నాయకులు



నాచారం, అక్టోబర్ 3(సింగిడి): అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కె. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నాచారం వి ఎస్ టి కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్క ప్రకాష్, అనిత రెడ్డి, రవికాంత్, పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, జ్యోతి రెడ్డి, వరలక్ష్మి, లావణ్య, పెంటం రమేష్, శేఖర్, శ్రీనివాస్ యాదవ్ దర్శనాల వెంకటేష్, నరసింహ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, యువ నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

నూతలకంటి రాజు



నాచారం, అక్టోబర్ 3(సింగిడి): గాంధీ జయంతి సందర్భంగా నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు నూతల కంటి రాజు ఆధ్వర్యంలో నాచారం అను ఫర్నిచర్ వద్ద జరిగిన వేడుకల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతల కంటి రాజు మాట్లాడుతూ శాంతి, అహింస సిద్ధాంతంతో స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. గాంధీజీ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ముద్దసాని రామ్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కార్యదర్శి కాసుల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, మామిడాల రాజిరెడ్డి, షరీఫుద్దీన్, గద్ద క్రాంతి, ఎండి ఫసి యుద్దీన్, సునీల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, , బొల్లం నరేష్, శంకర్ గౌడ్, శ్రీధర్, తస్లిం, రమేష్, షాహిద్, నందులాల్, బాలరాజ్, కాలిద్, జావిద్ జూపల్లి రాజేష్, జాబేద్, జూపల్లి రాజేష్, రాజశేఖర్, మహిళ విభాగం ఎస్సీ సెల్ అధ్యక్షురాలు ఏర్పుల సుజాత, పూర్ణిమ, సన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థికసాయం



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3(సింగిడి): వికారాబాద్ జిల్లా దారూర్ మండలం మోమిన్‌కుర్దు గ్రామానికి చెందిన బంటు శ్రీనివాస్ (42) ఇటీవల కాడెద్దు దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. గత నెల 6వ తేదీన జరిగిన ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీనివాస్ వికారాబాద్ లోని శ్రీ అనంతపద్మనాభ కళాశాలలో 2003--06 విద్యా సంవత్సరంలో బీఎస్సీ చదివాడు. అతడి మృతితో విషాదంలో ఉన్న కుటుంబాన్ని శుక్రవారం కళాశాల పూర్వ విద్యార్థి స్నేహితులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, రూ. ఒక లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న తమ పూర్వ సహచరుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం ద్వారా పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. వారి సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3(సింగిడి): సిఎంసీ 295 బౌరంపేట డివిజన్ లో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమాలు బౌరంపేట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధాని భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బౌరంపేటలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం పరిసరాలు స్వచ్ఛ భారత్ లో భాగంగా శ్రమదానం నిర్వహించి, బౌరంపేట ప్రధాన రహదారిలో బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి గుంతలు పూడ్చారు. ఈ కార్యక్రమంలో 295 బౌరంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, మాజీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనెమల్లారెడ్డి,, బిజెపి సీనియర్ నాయకులు నల్ల రామచంద్రారెడ్డి దమ్మగారి ప్రభాకర్ రెడ్డి కమ్మరి రమేష్ చారి, ఎం జంగారెడ్డి,ఆర్ నరసింహ చారి,సిద్ధం శ్రీనివాస్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,స్వచ్ఛశీద సేవకులు పేరం నారాయణ, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి దమ్మగారి సీతారాంరెడ్డి, డివిజన్ కోశాధికారి కొమ్ము ప్రశాంత్, జిల్లా ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు ఎస్ నర్సింగ్ రావు,తలారి రాము, యువ నాయకులు ఎం అతీష్ బాబు,గణేష్ ముదిరాజ్,బాలగారి శ్రీకాంత్, మహిళా నాయకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ దాడుల్లో పట్టుబడిన వారు సరే..

పట్టుబడని వారి అక్రమార్జనపై నిఘా పెట్టాలి

- పెట్రేగిపోతున్న లంచవతారులు





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3(సింగిడి): ఏసీబీ దాడుల్లో లాకర్ తెరిస్తే నోట్ల కట్టలు, ఇళ్లలో కిలోల కొద్దీ బంగారం, వార్తాపత్రికలు, టీవీ ఛానెళ్లలో ప్రతినిత్యం కనిపిస్తున్న దృశ్యాలివి. ప్రజలకు సేవ చేయాల్సిన కొందరు ప్రభుత్వ అధికారులు, తమ వద్దకు వచ్చే సామాన్యులను పీల్చి పిప్పి చేస్తూ లంచాల రూపంలో కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. అయితే, ఎంతటి కిలాడీ అధికారులైనా ఎప్పుడో ఒకప్పుడు అవినీతి నిరోధక శాఖ (ఎసీబీ – ఏసీబీ) వినిరే వలలో చిక్కాల్సిందే. అవినీతి పరులైన అధికారుల అక్రమాలకు చెక్ పెట్టడమే ఏ సీ బీ ప్రధమ కర్యవ్యం. అయితే ఒకప్పుడు లంచం అంటే రహస్యంగా టేబుల్ కింద చేయి పెట్టేవారు. కానీ ఇప్పుడు అవినీతి కూడా డిజిటల్ అయిపోయింది. ఆన్‌లైన్ చెల్లింపులు క్యూఆర్ కోడ్‌లు (యూపీఐ) చూపిస్తూ లంచాలు వసూలు చేసే స్థాయికి కొందరు దిగజారారు.

ఏజెంట్లు బినామీలు తమ పేరు బయటకు రాకుండా ఉండటానికి ఆఫీసులోని ప్రైవేటు వ్యక్తులను (ఏజెంట్లు), అటెండర్లను లంచం వసూలు చేసేందుకు వాడుకుంటున్నారని పలు సార్లు రుజువైయింది. గిఫ్ట్ ప్యాక్‌లు నగదుకు బదులుగా ఖరీదైన ప్లాట్లు, విల్లాలు, లేదా బంగారు నాణేలు కానుకలుగా డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, మైనింగ్, రిజిస్ట్రేషన్ శాఖల్లో ఈ లంచాల వ్యవహారం మరింత ఎక్కువగా వెలుగుచూస్తోంది. పత్రాలు ఉన్నా పని పూర్తి చేయడానికి, లేనిపోని సాకులు చెబుతూ బాధితులను వేధిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే బాధితుడు ఓపిక నశించి ఏసీబీని ఆశ్రయించినప్పుడు ఏసీబీ అధికారులు అత్యంత పకడ్బందీ ప్లాన్ అమలు చేసి అవినీతి అధికారుల ఆటకట్టిస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం వికారాబాద్ జిల్లాలో జరిపిన మచ్చుకు ఏ సి బీ నిర్వహించిన దాడుల్లో వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఐ సరోజ, ఎస్ ఐ రాణిలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. అదేవిధంగా తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ వో దానయ్య, సీనియర్ అసిస్టెంట్ మాణిక్రావులు ఏకంగా ఐదు లక్షల రూపాయలు తీసుకుంటూ ఏ సీ బీ వలలో పడ్డారు. అదేవిధంగా సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సుజాత పది హేను వేల రుపాయలు తీసుకుంటూ పట్టుబడ్డారు. ఎస్పీ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని డి ఎస్పీ సత్యనారాయణ శ్రీకాంత్ అనే వ్యక్తితో 50 వేల రూ, డిమాండ్ చేసి ఆర్ ఎస్ ఐ ద్వారా వ్యవహారం నడిపి ఇద్దరు ఏ సీ బీ వలకు చిక్కారు. అదేవిధంగా పెద్దేముల్ మండలం ఆర్ ఐ రిచర్డ్ సైమన్ పది హేను వేల రుపాయలు లంచం తీసుకొని ఏ సీ బీ అధికారులకు చిక్కారు. ఈ విధంగా ప్రజల నుండి లంచాలను నిర్భయంగా తీసుకుంటూ కర్మకాలి పట్టుబడుతున్నారు. అయితే పట్టుబడని లంచగొంటి అధికారులు అధికంగానే ఉన్నారు. వారి ఆక్రమ సంపాదనపై ఏ సీ బీ నిఘా వేయాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం చిన్నదైనా ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్న వారు సమాజంలో కోకొల్లలుగా ఉన్నారని వారు చమట కక్కి సంపాదించినట్లు పోజులు కొట్టడం ఉద్యోగం పోయినా పర్వాలేదు అనే స్థాయికి వచ్చిన వారు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ఈలాంటి వారి అక్రమ సంపాదనపై నిఘా వేసి పొగరు దించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏ సీ బీ వలపన్నే విధానం ఈ విధంగా ఉంటుంది. ఫినాల్ఫలీన్ పరీక్ష బాధితుడు అధికారికి ఇవ్వబోయే నోట్లకు ఫినాల్ఫలీన్ పొడిని పూస్తారు. లంచం తీసుకున్న తర్వాత అధికారి చేతులను 'సోడియం కార్బోనేట్' ద్రావణంలో ముంచితే, ఆ నీరు పింక్ (గులాబీ) రంగులోకి మారుతుంది. ఇది కోర్టులో బలమైన సాక్ష్యంగా నిలుస్తుంది. రహస్య నిఘా, డెకాయ్ ప్లాన్ తో ఏసీబీ బృందం సాధారణ దుస్తుల్లో బాధితుడితో పాటు లేదా కార్యాలయం చుట్టుపక్కల మాటు వేస్తుంది. లంచం డబ్బులు చేతులు మారిన మరుక్షణమే సంకేతం అందుకుని ఆఫీస్‌పై దాడి చేస్తారు. అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న వెంటనే, వారి ఇళ్లు, బంధువుల ఇళ్లు, మరియు బ్యాంక్ లాకర్లపై ఏకకాలంలో దాడులు చేస్తారు. ఈ క్రమంలోనే కిలోల కొద్దీ బంగారం, లెక్కల్లో లేని కోట్ల రూపాయల నగదు, అక్రమ భూముల పత్రాలు బయటపడతాయి. పట్టుబడిన తర్వాత పరిణామాలు ఈ విధంగా ఉంటాయి. ఏసీబీకి దొరికిన వెంటనే సదరు అధికారిపై రిమాండ్ విధించి జైలుకు పంపుతారు. ఆ వెంటనే ప్రభుత్వం వారిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తుంది. అవినీతి ద్వారా సంపాదించిన అక్రమాస్తులను ప్రభుత్వం జప్తు చేస్తుంది. నేరం నిరూపణ అయితే పెన్షన్, గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు ఏవీ దక్కవు. ఏసీబీని ఆశ్రయించాలని అవినీతిని అరికట్టడంలో ఏసీబీ ఎంత పాత్ర పోషిస్తుందో, ప్రజల భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యం. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా పని చేయడానికి లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా ఏసీబీని సంప్రదించాలని దాడులు జరిపిన ప్రతిసారి అధికారులు సూచిస్తున్నప్పటికి క్షేత్రస్తాయిలో స్పందన అంతంతగానే ఉంటుంది. దీంతో లంచవతారుల అక్ర మార్జన గుట్టలుగా పెరుగుతోంది. లంచం డిమాండ్ చేయడం ఎంతనేరమో, లంచం ఇవ్వడం కూడా అంతే నేరమనే విషయం కూడా గుర్తుఉంచుకోవాలి. లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రతి పౌరుడూ అవినీతికి వ్యతిరేకంగా నిలబడితేనే సమాజం నుంచి ఈ జాడ్యాన్ని శాశ్వతంగా తారదోలవచ్చని అధికారులు భావిస్తున్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

ఎంపీ రఘునందన్ రావు

రామచంద్రపురంలో 'సేవా సంకల్ప్ అభియాన్' ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ఉచితంగా బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు

వైట్ రేషన్ కార్డుదారులకు

అవసరమైతే ఉచిత సర్జరీలు



రామచంద్రపురం, అక్టోబర్ 3(సింగిడి): మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరగడం వల్ల మహిళల్లో క్యాన్సర్ ముప్పు రోజురోజుకూ పెరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గం, రామచంద్రపురం 268వ డివిజన్ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ (సందే మార్కెట్ ఆవరణ) వద్ద మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రామచంద్రపురం బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో, శిశిర ఆసుపత్రి మరియు శ్రేష్ఠ ఆసుపత్రి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా నిర్వహించిన పలు సర్వేల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలిందని ఆవేదన వ్యక్తం చేశారు. "జనాభాలో సగం.. ఆకాశంలో సగం అని కేవలం ఉపన్యాసాలు చెప్పడమే కాకుండా, వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. నా కుమార్తె డాక్టర్ సింధూ మాధవనేని (గైనకాలజిస్ట్) ప్రత్యేక చొరవతో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ డివిజన్లలో గత కొన్ని నెలలుగా ఈ మొబైల్ క్యాంపుల ద్వారా మహిళల వద్దకే వెళ్లి ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నాం" అని ఆయన తెలిపారు. 'నివారణే చికిత్స కంటే మిన్న' అని ఎంపీ పేర్కొన్నారు. క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. మహిళలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. పరీక్షల్లో క్యాన్సర్ లక్షణాలు నిర్ధారణ అయిన పేద మహిళలకు వైట్ రేషన్ కార్డు ద్వారా ఉచితంగా సర్జరీలు (శస్త్రచికిత్సలు) కూడా చేయించి బాధితులకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహిళలందరూ ఎలాంటి సంకోచం లేకుండా ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సింధూ మాధవనేని, డాక్టర్ స్పందన నల్లగండ్ల, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ అర్పిందర్, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు పెద్ద ఎత్తున స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మహాత్ముడి విగ్రహానికి కొలను హనుమంత రెడ్డి నివాళులు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3(సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని ప్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 286 డివిజన్, కుత్బుల్లాపూర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతాలు, సత్యం, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన మహోన్నత సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ , మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరేష్, గడ్డం రాజేందర్ రెడ్డి, డిసిసి సెక్రెటరీ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, సిద్ధగోళ్ల సంజీవరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగయ్య, జిల్లా కార్యదర్శి ఎం.డి. జాకీర్, బండి శ్యామ్ గౌడ్, జిల్లా కార్యదర్శి బంటు నరేష్, పి. మహిపాల్ రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి గుమ్మడి మధుసూదన్, గోలి రమేష్ గుప్తా, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, బి. మల్లారెడ్డి, ఎం. వెంకటేష్ ముదిరాజ్, జి. రమేష్, ఎస్. నరసింహులు, కే. శ్యామ్ రావు, డి. ఆనంద్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే... యువతకు స్ఫూర్తి

- ఘనంగా పాపయ్య నగర్ కాలనీలో గాంధీజయంతి వేడుకలు
- పాల్గొన్న మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్లు



జవహర్ నగర్, అక్టోబర్ 3(సింగిడి): గాంధీజీ ఆశయాలే యువతకు స్ఫూర్తి అని... శాంతి బాటలో పయనించి అభివృద్ధిలో ముందుకెలదామని జవహర్ నగర్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస గుప్తాలు పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ మూడవ డివిజన్ పాపయ్య నగర్ కాలనీలో, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తాలు హాజరై మాట్లాడుతూ" అహింస బలహీనుల బలహీనత కాదని అది అత్యంత ధైర్యవంతుల ఆయుధమన్నారు". ప్రతి ఒక్కరూ గాంధీజీ స్ఫూర్తి మాటలు గుర్తుకు చేసుకోవాలని తెలిపారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యమే మిన్న, అని కన్నుకు కన్ను అయితే ప్రపంచమంతా అంధకారమే అవుతుందన్నారు. ఆలోచనలు మాటలు ఒకేలా ఉన్నప్పుడే నిజమైన ఆనందం లభిస్తుందని ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకున్న మార్పు నీతోటే మొదలవ్వాలని తెలిపారు. మేధావులు మాట్లాడతారు అదే మూర్ఖులు అయితే వాదిస్తారు. ఆయుధం పడితే జరిగేది రెండే అని అవి దుష్టశక్తుల మధ్య యుద్ధమే అని ఎవరికైనా సహాయం చేస్తే మరిచిపో అని ఇతరుల సహాయం పొందితే జీవితాంతం గుర్తుంచుకో అనే గాంధీజీ దివ్యమైన సూక్తులు నేటి తరానికి ఆదర్శమన్నారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వేణు, వల్లపు రవి, కాలనీవాసులు శ్రీమాన్, నర్సింగ్, బాలు, భారతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నివాళులు



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 3(సింగిడి): మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జణజ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, సునీల్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, చీల మలన్న మాజీఎంపీపీ పాండు, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ నందం, మాజీ కౌన్సిలర్ విష్ణు, శ్రవణ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాత్మాగాంధీకి నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లా శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 3(సింగిడి): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లా శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాల్లో పయనిస్తూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రటరీలు సిద్ధిరాములు, సురేందర్ రెడ్డి, డిసిసి మెంబర్ కాటన్ కనకయ్య కాంగ్రెస్ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- జాతిపిత చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి



రామచంద్రాపురం, అక్టోబర్ 3(సింగిడి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నిర్వహించిన పలు సేవా, అధికారిక కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొని బాపూజీకి ఘన నివాళులర్పించారు.ముందుగా స్థానిక ఎంఏసీ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ ప్రొటెం ఛైర్మన్ వి. భూపాల్ రెడ్డిలతో కలిసి ఆదర్శ్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో గతంలో తొలగించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని గాంధీ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో శాస్త్రోక్తంగా పునఃప్రతిష్ఠించి, ఘనంగా ఆవిష్కరించారు. తదనంతరం రామచంద్రాపురం ఆదివారపు సంత (సండే మార్కెట్) మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రొటెం ఛైర్మన్ భూపాల్ రెడ్డిలు పాల్గొని జాతిపితకు పూలమాలలు సమర్పించారు. అలాగే స్థానిక అల్పసంఖ్యాక వర్గాల (మైనారిటీ) గృహ సముదాయ బస్సు నిల్వణ ప్రాంగణంలో మైనారిటీ నేతలు అజీముద్దీన్, మునీర్‌ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ ప్రొటెం ఛైర్మన్ భూపాల్ రెడ్డి హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ--- గాంధీజీ జీవితం యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన బోధించిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో అనుసరిస్తూ సమాజ హితానికి, దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. యువత ఆయన చూపిన నైతిక బాటలో పయనించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో రామచంద్రాపురం మాజీ

ఎడిటోరియల్



హీరో మచ్చర్... ఆకాశంలో గెలిచిన మానవత్వం

ఆకాశంలో 34 వేల అడుగుల ఎత్తు... విమానంలో 182 మంది. అంతా సజావుగా సాగుతున్న వేళ కాక్‌పిట్‌లోనే అనూహ్య దాడి. విమానాన్ని నడపాల్సిన సహ పైలట్ ప్రధాన పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై దాడి చేయడంతో ఒక్కసారిగా పరిస్థితి విషమించింది. విమానం నియంత్రణ కోల్పోయి కొద్ది సెకన్లలోనే వేల అడుగుల మేర కిందికి జారిపోయింది. ఆ క్షణంలో మచ్చర్ ముందు తన ప్రాణమా... ప్రయాణికుల ప్రాణాలా అన్న ప్రశ్న నిలిచింది. ఆయన ప్రయాణికులనే ఎంచుకున్నారు. తీవ్రంగా గాయపడి రక్తస్రావమవుతున్నా, తనను తాను ఈడ్చుకుంటూ కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించారు. అత్యవసర సంకేతాన్ని పంపారు. చివరకు ఆ తలుపు తెరుచుకుంది. అది కాక్‌పిట్ తలుపు మాత్రమే కాదు... 182 మందికి బతుకు తలుపుగా మారింది.

ఒక్కొక్కరి ధైర్యం.. 182 ప్రాణాలకు రక్షణ

ఆ తర్వాత జరిగినది మరింత గొప్ప మానవీయ కథ. ప్రమాదం ఉందని తెలిసినా విమానంలోని కొందరు ప్రయాణికులు వెనక్కి తగ్గలేదు. కాక్‌పిట్‌లోకి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. విధుల్లో లేని ఇద్దరు పైలట్లు బాధ్యత చేపట్టి విమానాన్ని స్థిరీకరించడంలో సహకరించారు. రక్తపు మడుగులో ఉన్న మచ్చర్‌కు విమానంలో ప్రయాణిస్తున్న దంత వైద్యుడు డాక్టర్ బోటా ముసయెఫ్ అత్యవసర చికిత్స అందించారు. ఒకరి ధైర్యానికి మరొకరి సమయస్ఫూర్తి తోడైంది. ఒకరి వృత్తి నైపుణ్యానికి మరొకరి మానవత్వం అండగా నిలిచింది. అక్కడ ఎవరు పైలట్? ఎవరు ప్రయాణికుడు? ఎవరు వైద్యుడు? అనే తేడా లేదు. అందరూ ఒకే లక్ష్యంతో కదిలారు---ప్రాణాలను కాపాడాలి.కాక్‌పిట్ సమీపంలో జరిగిన ఘటనపై చిన్నారి, ఆమె తల్లి స్పందించిన తీరు కూడా ప్రయాణికులను అప్రమత్తం చేయడంలో భాగమైందని కథనాలు పేర్కొన్నాయి. ఆ చిన్నారి విన్న అరుపులు, తల్లి చేసిన హెచ్చరిక అక్కడున్నవారికి ప్రమాద తీవ్రతను అర్థమయ్యేలా చేశాయి. సాధారణంగా విమానంలో ప్రయాణిస్తున్న మనుషులు ఒక్కరికొకరు అపరిచితులే. కానీ ఆ క్షణంలో పరిచయం అవసరం లేకపోయింది. చివరకు విమానం సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది. 182 మంది ప్రాణాలతో బయటపడ్డారు. ఆ విమానంలో ఉన్నవారిని కాపాడటంలో మచ్చర్ చూపిన ధైర్యం కీలకంగా నిలిచింది. అయితే ఈ కథను ఒకే హీరో కథగా చూడటం కూడా పూర్తి చిత్రం కాదు. కాక్‌పిట్ తలుపు తెరవడానికి ప్రాణం పెట్టిన మచ్చర్ నుంచి, నియంత్రణలు చేపట్టిన పైలట్ల వరకు, దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకునేందుకు ముందుకొచ్చిన ప్రయాణికుల నుంచి, రక్తస్రావంతో ఉన్న పైలట్‌కు చికిత్స అందించిన వైద్యుడి వరకు---ప్రతి ఒక్కరి చర్య ఆ రోజు ప్రాణరక్షణ గొలుసులో ఒక కీలకమైన కడియం.

దాడి వెనుక ఏమిటి?.. దర్యాప్తు తేల్చాల్సిందే

ఈ ఘటనకు మరో తీవ్రమైన కోణం ఉంది. సహ పైలట్‌గా ఉన్న ఒమాన్ జాతీయుడు హమ్మామ్ అల్-హమ్మామీ అనే వ్యక్తి కాక్‌పిట్‌లోని క్రాష్ యాక్స్ అనే అత్యవసర గొడ్డలితో దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నట్లు యూఏఈ అధికారిక వార్తా సంస్థ డబ్ల్యూవీ తెలిపింది.

ఈ ఘటన విమానయాన భద్రతకు కూడా కొన్ని ప్రశ్నలు సంధిస్తోంది. బయట నుంచి వచ్చే ముప్పును అడ్డుకునేందుకు కాక్‌పిట్ తలుపులు ఎంత భద్రంగా ఉన్నా, ముప్పు లోపల నుంచే వస్తే పరిస్థితి ఎలా ఉండాలి? విమాన సిబ్బంది ఎంపిక, వారి గత నేపథ్య పరిశీలన, భద్రతా తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ నియంత్రణ వ్యవస్థలు---ఇవన్నీ మరోసారి సమీక్షించాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తు చేస్తోంది. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, చివరి క్షణంలో నిర్ణయం తీసుకునేది మనిషే. అదే మనిషి తప్పు చేస్తే ప్రమాదం. అదే మనిషి ధైర్యంగా నిలబడితే రక్షణ.

అబుదాబి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మచ్చర్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన సందర్భం ఈ ఘటనకు మరో మానవీయ కోణాన్ని ఇచ్చింది. తన ప్రాణాల గురించి కాకుండా ప్రయాణికుల ప్రాణాల గురించి ఆలోచించినందుకు మచ్చర్ ధైర్యాన్ని ప్రధాని అభినందించారు. మచ్చర్ కూడా తీవ్ర నొప్పిలో ఉన్న సమయంలో హనుమాన్ చాలీసా జపిస్తూ ధైర్యం తెచ్చుకున్నానని చెప్పినట్లు అధికారికంగా వెల్లడైంది. ఆ మాటల్లో ఒక పైలట్ వ్యక్తిగత విశ్వాసం మాత్రమే కాదు... మరణం ఎదురుగా నిలిచినప్పుడు మనిషి తనలోని ధైర్యాన్ని ఎలా వెతుక్కుంటాడో కనిపిస్తుంది.

ఒక విమానం ప్రమాదంలో పడితే మన కళ్లన్నీ పైలట్ వైపే తిరుగుతాయి. కానీ ఈ ఘటన మరో నిజాన్ని ప్రపంచానికి చూపించింది. ప్రాణాలను కాపాడే బాధ్యత ఒక్క పైలట్‌దే కాదు. ప్రమాదంలో ఉన్నప్పుడు ఒక మనిషి మరొక మనిషికి చేయూతనిస్తే అదే నిజమైన భద్రత. మచ్చర్ తన ప్రాణాన్ని లెక్కచేయకుండా తలుపు తెరిచారు. ప్రయాణికులు ముందుకొచ్చారు. వైద్యుడు చికిత్స అందించాడు. ఆఫ్-డ్యూటీ పైలట్లు నియంత్రణ చేపట్టారు. ప్రతి ఒక్కరూ తమ వంతు చేశారు. చివరకు 182 మంది బతికి నేలమీదకు చేరుకున్నారు.

34 వేల అడుగుల ఎత్తులో ఆ రోజు కిందికి జారింది విమానం మాత్రమే. మనిషి ధైర్యం మాత్రం పైకే ఎగిసింది. గెలిచింది యంత్రం కాదు... మచ్చర్ ఒక్కడు కాదు... ఆకాశంలో ఒక్కటైన మానవత్వం.



శ్రీశైలం దూడం
ఫ్రీలాన్స్ జర్నలిస్టు
9133947176

ఆధునిక యుగంలోనూ కనుమరుగై పోతున్నా జంతు జాతులు!

వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు దినోత్సవం' ముఖ్యోద్దేశం. ఏటా అక్టోబర్ 4న ఈ జంతు దినోత్సవాన్ని అంతర్జా తీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు దీన్ని ప్రపంచ జంతు దినోత్సవాన్ని జరుపు తున్నాయి. ప్రపంచ జంతు దినోత్సవాన్ని సైనాలజిస్ట్ హెన్రిచ్ జిమ్మెర్మాన్ ప్రారంభించాడు. ఆయన మొదటి ప్రపంచ జంతు దినోత్సవాన్ని 24 మార్చి 1925 న జర్మనీలోని బెర్లిన్‌లోని స్పోర్ట్ ప్యాలెస్‌లో నిర్వహించాడు. దీనికి 5,000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. అనంతరం ఇది 1929లో అక్టోబరు 4కు మార్చ బడింది. ప్రారంభంలో అతను జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ మరియు చెకోస్లోవేకియాలో మాత్రమే పాటించారు. చివరగా, మే 1931 లో ఫ్లోరెన్స్ ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ యానిమల్ ప్రొటెక్షన్ కాంగ్రెస్ సమావేశంలో,



అక్టోబర్ 4 ప్రపంచ జంతు దినోత్సవాన్ని సార్వత్రికం చేయాలన్న ఆయన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించి తీర్మానంగా ఆమోదించారు. హీన్రిచ్ జిమ్మెర్మాన్ చేసిన కార్యక్రమాల, ప్రచారం కారణంగా 1931, మే నెలలో ఇటలీలోని ఫ్లోరెన్స్‌లో జరిగిన అంతర్జాతీయ జంతు రక్షణ సదస్సులో అక్టోబరు 4ను అంతర్జాతీయ జంతు దినోత్సవంగా ఏకగ్రీవంగా అమోదించడం జరిగింది. ప్రపంచ జంతు దినోత్సవం 2003 నుండి యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నేచర్ వాచ్ ఫౌండేషన్ నేతృత్వంలోని మరియు స్పాన్సర్ చేసిన జంతు సంరక్షణ ఉద్యమాన్ని ఏకం చేసే ప్రపంచ కార్యక్రమంగా పెరుగుతోంది. జాతీయత, మతం, విశ్వాసం లేదా రాజకీయ భావజాలంతో సంబంధం లేకుండా అనేక దేశాలలో విస్తృతంగా అంగీకరించ బడింది మరియు వివిధ రకాలుగా జరుపు కుంటారు. దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతో పాటుగా జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకారారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో అనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.

1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి.

అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిందంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్లు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. ఈరోజును జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా పిలుస్తారు.

.....

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

పౌరాణిక చిత్రాల బ్రహ్మ కామేశ్వరరావు

అక్టోబర్ 4... కామేశ్వర రావు జయంతి

తెలుగు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కమలాకర కామేశ్వరరావు ది. పౌరాణిక సినిమాలకు కేరాఫ్ అడ్రస్ ఆయనదే. తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో దైవ స్వరూపునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, పాత తరానికి చెందిన కొందరిచే చిత్ర పట పూజలు సైతం అందుకున్న ఎన్టీఆర్, పౌరాణిక హీరోగా వెలుగు వెలగడానికి కారణం కమలాకర కామేశ్వరరావు తీసిన సినిమాలే. తెలుగు పౌరాణిక చిత్రాలకు సాటి రాగల పౌరాణికాలు యావద్భారత దేశంలోనే మరే భాషలో లేవు. తెలుగు పౌరాణికాలకు ఆ ఘనతను సాధించి పెట్టిన చిత్రాలు చాలానే ఉన్నాయి. నర్తనశాల, పాండవ వనవాసం లాంటివి ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా మిగిలి పోయాయి. వాస్తవానికి తెలుగు ప్రేక్షకులకు తన సినిమాలతో భక్తి మార్గం పట్టించిన ఘనుడాయన. ఆయన తీసిన సినిమాలు.. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యం.

కమలాకర కామేశ్వరావు 1911 అక్టోబర్ 4న మచిలీపట్నంలో జన్మించారు. అక్కడే బి.ఎ పూర్తి చేశారు. మొదట్లో కృష్ణా పత్రికలో 'సినీఫాన్' అన్న పేరుతో సినిమా రివ్యూలు వ్రాసే వారు. విడుదలైన తెలుగు సినిమాలను; న్యూ థియేటర్స్, ప్రభాత్ వారి హిందీ సినిమాలనూ కూలంకషంగా పరిశీలిస్తూ నిశితంగా విమర్శించేవారు. సినిమాల్లో కథ, కథాసంవిధానం ఎలా వున్నాయి? ఆ సినిమాలు టెక్నికల్ గా ఎలా వున్నాయి? అన్న విషయాల మీద ఆయన విమర్శలు సాగేవి. తెలుగు, హిందీ సినిమాలే గాక ఆంగ్ల చిత్రాల గురించి కూడా వ్రాసేవారు. 1931లో నోబెల్ బహుమతి గ్రహీత పెరల్ బుక్ రాసిన 'గుడ్ ఎర్త్' నవలను 1937లో సిడ్నీ ఫ్రాంక్లిన్ దర్శకత్వంలో ఇర్వింగ్ తాల్ బర్గ్ సినిమాగా నిర్మించగా, అందులో పాల్‌ముని, లూసీ రైనర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఆస్కార్‌ను గెలుచుకుంది. ఈ సినిమా గురించి కమలాకర నాలుగు వారాలు సమీక్షలు రాశారు. నిశిత దృష్టితో రాసిన ఆ సమీక్షలు పాఠకులను విపరీతంగా ఆకర్షించాయి.

ఆయన సినిమా విమర్శలకు ఎంతో విలువ ఉండేది. ఆ విమర్శలు విజ్ఞులందరికీ ప్రామాణికంగా ఉండేవి. ఆ విమర్శల్ని చదివి, వాటిలో 'బాగుంది' అని వ్రాస్తేనే ఆ సినిమాలను చూసేవాళ్ళు, బాగలేదని వ్రాస్తే చూడని వాళ్ళు కూడా ఉండేవారు. ఆయన విమర్శలను నార్ల వెంకటేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం లాంటి ప్రముఖులందరూ ప్రశంసించారు. 'పాంచాలీ పరిహారం', 'మానససంరక్షణం' చిత్రాల మీద వ్రాసిన విమర్శలే కామేశ్వర రావును సినిమా రంగంలోకి అడుగులు వేసేలా చేశాయి. 1936లో ఆయన సినిమాల మీదున్న



మక్కువతో మద్రాస్ చేరారు. స్క్రిప్ట్ మీదున్న పట్టువల్ల. మొదట్లో రచయితగా పని చేశారు. అదే సమయంలోనే కె. వి. రెడ్డి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. ఆయనతో కలిసి అనేక సినిమాలకు స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు.

వాహినీ వారి దేవత చిత్రం నుంచి కామేశ్వరరావు అసోసియేట్ గా పనిచేశారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద స్టూడియోగా పేరుపొందిన వాహినీ స్టూడియోకు శంకుస్థాపన జరిగినప్పుడు మట్టి వేసిన వారిలో కామేశ్వరరావు ఒకరు.

బందరులో కామేశ్వరరావుకు పింగళి నాగేంద్రరావుతో ఉన్న పరిచయంతో, కామేశ్వరరావు ఆయనను కె.వి.రెడ్డికి, బి.ఎన్.రెడ్డికి పరిచయం చేశారు. అలా తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభా వంతమైన రచయితను పరిశ్రమకు పరిచయం చేసింది కూడా కామేశ్వరరావే.

కమలాకర కామేశ్వరావు దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'చంద్రహారం'. ఇది జానపద సినిమాగా తెరకెక్కింది. ఇదే సినిమాను తమిళ వెర్షన్‌లో కూడా చేశారు.ఆ తర్వాత తీసిన 'పెంకి పెళ్లాం' సినిమా చేశారు. ఎన్టీఆర్‌తో కలిసి 'పాండురంగ మహాత్మ్యం' అనే పౌరాణిక సినిమా చేసిన కామేశ్వరరావుకు ఊహించని పేరు వచ్చింది. ఈ సినిమా అప్పటి వరకు గ్లామర్ హీరోగా వెలిగిన ఎన్టీఆర్ ఈ సినిమాలో మరో కోణంలో చూపించి సక్సెస్ అందుకున్నారు. తర్వాత వరుసగా 'శోభ', 'రేచుక్క పగటి చుక్క', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' లాంటి సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చి హిట్స్ అందుకున్నాయి. 'మహాకవి కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు' సినిమాలకు రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు కామేశ్వరరావు.

1962లో వచ్చిన 'గుండమ్మకథ', 'మహమంత్రి తిమ్మరుసు' వంటి వరుస సక్సెస్‌లతో బాక్సాఫిస్ దగ్గర కామేశ్వరావు పేరు మారుమ్రోగి పోయింది. 'గుండమ్మ కథ' సినిమా కుటుంబ కథా చిత్రంగా కామేశ్వరరావుకు మంచి పేరు తెచ్చుకుంది.

కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన మరో హిట్ మూవీ 'నర్తనశాల'. ఈ సినిమాతోనే ఎస్. వి. రంగారావుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని ఉత్తమ నటుడిగా ఎస్వీఆర్ అవార్డు అందుకున్నారు.

అంతకు ముందు కమలాకర దర్శకత్వంలో వచ్చిన 'పాండవ వనవాసం' సినిమా కూడా కామేశ్వరరావుకు మంచి పేరు తీసుకొచ్చింది. పౌరాణిక సినిమాల్లో అదే ఆయన ఫస్ట్ మూవీ. ఆ తర్వాత 'శకుంతల', 'శ్రీకృష్ణ తులాభారం', 'కాంభోజరాజు కథ', 'శ్రీకృష్ణావతారం', 'కలిసిన మనసులు', 'వీరాంజనేయ' లాంటి సూపర్ హిట్ సినిమాలు దర్శకుడిగా ఆయన ఖ్యాతిని పెంచాయి.

పౌరాణికాల మీదున్న పట్టుతో 1972లో కామేశ్వరరావు పిల్లలతో 'బాల భారతం' సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించారు. 1970 ద్వితీయార్ధానికి తెలుగులో పౌరాణికాలకు ఆదరణ పెరిగింది. ఒక రకంగా ఎన్టీఆర్ పౌరాణిక హీరోగా ఒక వెలుగు వెలగడంలో కమలకర కామేశ్వరరావు తీసిన సినిమాలే కీ రోల్ పోషించాయి. రామారావు కూడా కమలకర కామేశ్వరరావును తన గురువుగా భావించేవారు.

'కురుక్షేత్రం', అంతగా విజయవంతం కాకున్నా, తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సీతారామ వనవాసం', 'వినాయక విజయం', 'వాసవీ కన్యకా పరమేశ్వరి మహాత్మ్యం', 'సంతోషిమాత వ్రత మహాత్మ్యం', 'శ్రీదత్త దర్శనం', 'అష్టలక్ష్మి వైభవం', 'ఏడుకొండల స్వామి' లాంటి పౌరాణిక సినిమాలెన్నో బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్‌గా నిలిచాయి.

దర్శకుడిగా కమలాకర కామేశ్వరరావు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక సినిమాలు చేసినా... ఆయనకు పేరు సంపాదించి పెట్టినవి మాత్రం పౌరాణికాలే. అందుకే ఆయన్ని అందరు తెలుగు వెండితెర పౌరాణిక బ్రహ్మగా కీర్తిస్తారు. ఎన్నో అపురూపమైన చిత్రాలలో ప్రేక్షకుల మనసు దోచుకున్న కామేశ్వర రావు 1998 జూన్ 29న కన్ను మూశారు. గ్లాస్గో పంచె, తెల్లని మల్లెపూల వంటి జబ్బా, నెరసిన జుట్టు, నుదుట కుంకుమ బొట్టు... జీవితంలో ప్యాంటు వేయని మూర్తీభవించిన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచిన కమలాకర కామేశ్వరరావు మన మధ్య లేకపోయినా. ఆయన సినిమాలతో ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చిరంజీవిగా నిలిచే ఉన్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

బోసి నవ్వుల బాపు

బోసి నవ్వుల బాపు
పిల్లలకు భవిష్యత్తు చూపు
సుమ సుగంధాల పూపు
రేపటి తరాలకు దాపు !

పిల్లలు ఎదిగే మొక్కలు
లిదేవుని తోటలో పువ్వులులి
విరబూసి వ్యాపించే పరిమళాలు
దేశానికి యశస్సు కాంతులు!

నేటి పిల్లలే రేపటి పౌరులని
నైతిక విలువలు నేర్పావు
మొక్కై వంగనిదే మానై వంగదని
అబద్ధాలు చెప్ప వద్దన్నావు !

ఒంటరిగా తినవద్దని
పిల్లలు చెప్పింది విన్నావు
అందరికీ కట్టుకునే బట్టలు లేవని
కలత చెంది అడ్డ పంచ కట్టినావు!

విదేశీ వస్తువులు వద్దన్నావు
చరఖా పై దారం వడికి
చేనేత పంచ కట్టినావు
బేసిక్ విద్య- పని అనుభవం
ముఖ్యమని చాటి చెప్పావు !

పరీక్షల్లో కాపీ కొట్టవద్దన్నావు
నీతి నియమాలే కొలబద్ద అన్నావు
పిల్లలు తెలియక తప్పు చేస్తే
ఓపికగా సరిదిద్దాలన్నావు!

సత్యాహింస సహాయ నిరాకరణ
ఉపవాసాలే పరమ ఆయుధాలుగా
భారతదేశ దాస్య శృంఖలాలు తెంపి
స్వాతంత్ర్యం సాదించ్చిండు గాంధీజీ!

(2, అక్టోబర్ గాంధీ జయంతీ)

పట్లోళ్ల బక్కారెడ్డి
9705315250



విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలి

- చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష సాధనపై దృష్టిసారించాలి
- ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్ డేలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి): విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. జమ్మికుంట వోకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన హాజరై నూతన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వోకేషనల్ కళాశాల విద్యార్థులతో కళకళలాడుతూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. కళాశాలను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థి జీవితం భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ఇంటర్, డిగ్రీ వంటి విద్యా దశలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కోరారు. యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని ఆయన సూచించారు. ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత ఆకర్షితులు కావద్దని, అనవసర విషయాలపై దృష్టి పెట్టకుండా విద్య, ఉద్యోగం, భవిష్యత్తు లక్ష్యాలపై ఏకాగ్రత చూపాలని అన్నారు. విద్యార్థి దశలో సమయం ఎంతో విలువైనదని, ఈ దశలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్నవారు భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించి, కుటుంబ బాధ్యతలు చేపట్టి సమాజంలో మంచి పేరు సంపాదించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందుకోసం ఇప్పటి నుంచే కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వోకేషనల్ కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థులను సమీకరించి విద్యాసంస్థను ముందుకు తీసుకెళ్తున్న యాజమాన్యం కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన విద్యార్థులందరికీ స్వాగతం పలుకుతూ, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తనను ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుమార్, వోకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎస్సి సెల్ నూతన కమిటీల ఎన్నిక



మానకొండూర్, అక్టోబర్3(సింగిడి): టీపీసీసీ ఎస్సి సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి, లింగాపూర్ గ్రామాలకు నూతన ఎస్సి సెల్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమం మానకొండూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కనకం అశోక్, డీసీసీ ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, ముంజంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పాశం కనుకయ్య, ఏగోలపు శ్రీనివాస్, లింగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ తాళ్ల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల సంపత్, సీనియర్ నాయకులు గాలిపెల్లి భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ముంజంపల్లి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్క శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కుక్క రాజ్ కుమార్, కుక్క సంతోష్, ప్రధాన కార్యదర్శి కుక్క లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కుక్క పరశురాం కోశాధికారి కుక్క అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు కుక్క సంతోష్, కుక్క ఆంజనేయులు, కుక్క గణేష్, కుక్క రాజేందర్, కుక్క అంజయ్య, కుక్క కిష్టయ్య, కుక్క రాజయ్య, పారునంది మైసయ్య, కుక్క మల్లికార్జున, కుక్క చిరంజీవి. లింగాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలిపెల్లిమల్లేష్, ఉపాధ్యక్షులు గాలిపెల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి చిరంజీవి, సహాయ కార్యదర్శి గాలిపెల్లి నాంపల్లి, కార్యదర్శి గాలిపెల్లి స్వామి, కార్యవర్గ సభ్యులు గాలిపెల్లి రాజయ్య, మెక్యాల మహేష్, గాలిపెల్లి వెంకటస్వామి, గాలిపెల్లి సంపత్, గాలిపెల్లి పెద్ద సంపత్. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి): జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి నివాసి అయిన ఊర సంపత్ రావు కు చెందిన సుమారు రూ. 70 వేల రూపాయల విలువచేసే ఎద్దు శుక్రవారం సాయంత్రం పాపక్కపల్లి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లే గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సరైన రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకరంగా ఉన్న వైర్లు, పరికరాలను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యుత్ ఘాతంతో ఎద్దును కోల్పోయిన రైతు సంపత్ రావు కు విద్యుత్ శాఖ తరపున తగు నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో పశువులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

దత్తత ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్

శిశుగృహం ద్వారా ముగ్గురు పిల్లలను దత్తత తీసుకున్న దంపతులకు ఉత్తర్వులు అందజేత



కరీంనగర్, అక్టోబర్ 3(సింగిడి) : శిశుగృహం ద్వారా దత్తత తీసుకున్న ముగ్గురు పిల్లలకు సంబంధించిన దత్తత ఉత్తర్వులను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్ర శనివారం దంపతులకు అందజేశారు. బెంగళూరు, తమిళనాడు, గోదావరిఖనికి చెందిన ముగ్గురు దంపతులు ఈ పిల్లలను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన విధానంలోనే పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు. దత్తత ప్రక్రియపై పూర్తి సమాచారం కోసం జిల్లా పరిషత్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పర్వీన్, శిశుగృహం ఇన్‌చార్జి అపూర్వ, తిరుపతి, మునిగంటి రాజ్‌కుమార్, సాధినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో బోర్ చుట్టూ ప్లాట్ ఫారం నిర్మాణం

మహిళల నీటి కష్టాలకు కౌన్సిలర్ ఫిరోజ్ చొరవతో పరిష్కారం



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి): పట్టణంలోని 7 వ వార్డు దుర్గ కాలనీ లో బోర్ వద్ద కొంతకాలంగా నీరు నిలిచి బురదమయంగా మారడంతో నీళ్లు పట్టుకునేందుకు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన వార్డు కౌన్సిలర్ ఫిరోజ్ తన సొంత ఖర్చుతో బోర్ చుట్టూ ప్లాట్‌ఫారం నిర్మించారు. ప్లాట్‌ఫారం నిర్మాణం పూర్తవడంతో బోర్ పరిసరాలు మెరుగుపడి, మహిళలు సులభంగా నీళ్లు పట్టుకునే అవకాశం కలిగింది. సమస్యను గుర్తించి వెంటనే స్పందించి సొంత ఖర్చుతో పనులు చేపట్టిన కౌన్సిలర్ ఫిరోజ్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.

వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం... ఫిరోజ్

తనపై నమ్మకంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని కౌన్సిలర్ ఫెరోజ్ తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా వార్డులో సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని నాపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటానని ఫిరోజ్ తెలిపారు.

తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే... పిల్లల భవిష్యత్తు బంగారం

పోషకాహారంతోనే బలమైన తరం

ఆరోగ్యవంతమైన పిల్లలే బలమైన భవిష్యత్తుకు పునాది

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి) : తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల భవిష్యత్తు బంగారం అవుతుందని పోషకాహారంతోనే బలమైన తరం ఏర్పడుతుందని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. అంగన్వాడీ పోషణ మాసం సందర్భంగా జమ్మికుంట కె.వి.కె లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తల్లి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తుందని తల్లులు బాగుంటేనే పిల్లలు కూడా సమర్థవంతంగా బలంగా పెరుగుతారని దానితో వారి భవిష్యత్తు కూడా బాగుంటుందని తెలిపారు. రాబోయే తరానికి ఆరోగ్యవంతమైన పిల్లలను అందించాలని ప్రతి తల్లి పోషక విలువలతో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని పిల్లలకు కూడా పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. తల్లి పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి తల్లి నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు పోషకమైన ఆహారం పెట్టడం వల్ల ఆసుపత్రుల ఖర్చు తగ్గుతుందని ఆరోగ్యంగా ఉంటారని అందుకు నిదర్శనమే మనం కోవిడ్ సమయంలో తీసుకున్న పౌష్టిక ఆహారం తో ఆరోగ్యంగా జీవించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్నప్రతి టీచర్ ఆయా లు మొహమాట పడకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదా మీ స్థానిక కౌన్సిలర్ దృష్టికి సమస్యలను తీసుకువచ్చిన వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ ఎంపీడీవో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.1.20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం



కరీంనగర్, అక్టోబర్3(సింగిడి): నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర ఉప మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు శనివారం 29వ డివిజన్‌లో పర్యటించారు. కిసాన్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. మూడు ప్రధాన వీధుల్లో సుమారు రూ. 70 లక్షల యూఐఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, రూ. 50 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో తాగునీటి పైపులైన్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భాస్కర్‌నాయక్, ఏవీపీ కోడూరి చంద్ర, ఎన్నం ప్రకాష్, గాజ శివరాం, మున్సిపల్ అధికారులు, డివిజన్ వాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా..బొడ్డుపల్లి సంపత్

జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి):



తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సమావేశం శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరుగగా . ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన బొడ్డుపల్లి సంపత్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన సంపత్ ని అభినందించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఒప్పందం ఉల్లంఘించి ఇల్లు వేరేవాళ్లకు విక్రయం

ఇల్లు విక్రయంలో ఘరానా మోసం



మానకొండూర్,అక్టోబర్3(సింగిడి): ప్రభుత్వ లావాణి పట్టా భూమి, ఇందిరమ్మ ఇల్లు అమ్మకం ఒప్పందంలో పెద్ద ఎత్తున మోసం జరిగిందని, తమకు తీవ్ర అన్యాయం జరిగిందని మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన బాధితులు దావ నర్సయ్య, చిలుకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం పచ్చునూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 614 లో గల ప్రభుత్వ లావాణి పట్టా భూమి లో వీరికి ప్రభుత్వం తరపున 10-66 నెంబర్ గల ఇందిరమ్మ ఇల్లు కేటాయించబడింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లావాణి పట్టా భూమిని ఎవరూ అమ్మడానికి గానీ, కొనడానికి గానీ వీల్లేదు. అయితే, ఈ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, కుదుర్చుకున్న ఒప్పందాన్ని పక్కనబెట్టి ఎల్కపెల్లి శివ, ఎల్కపెల్లి శ్రీను అనే వ్యక్తులు ఈ ఇల్లును రూ. 4,20,000/- కొనుగోలు చేశారని పాముల లింగయ్య, పాముల లక్ష్మి, పాముల నరేష్ చెప్తున్నారు. ప్రభుత్వం తమకు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పెద్ద మోసానికి తెరలేపారని బాధితులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ లావాణి పట్టా భూమిని ఎలా అమ్ముతారని, ఎలా కొనుగోలు చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయంతో ప్రభుత్వ భూమిని అక్రమంగా అమ్మిన, కొన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి, తమకు కేటాయించిన ఇల్లు తమకే దక్కేలా చూసి న్యాయం చేయాలని దావ నర్సయ్య, చిలుకమ్మ వేడుకుంటున్నారు.

తప్పుడు ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు

మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



కరీంనగర్, అక్టోబర్3(సింగిడి): మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలంగాణ అడ్డా పేరుతో ప్రచురితమైన పీడీఎఫ్ పత్రికను ఆధారంగా చేసుకుని రాజీవ్ చౌక్ అభివృద్ధిలో అక్రమాలు జరిగాయంటూ, నరేందర్‌రెడ్డి మౌనంపై సందేహాలు వ్యక్తం చేస్తూ పరువు నష్టం కలిగించేలా ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజీవ్ చౌక్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం, చౌక్ సుందరీకరణ పనులకు సుడా నిధుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి చెల్లింపులు జరగలేదని, కొలతల నమోదు కూడా చేయలేదని నాయకులు తెలిపారు. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా విజిలెన్స్ విచారణ, మాజీ చైర్మన్ మౌనంపై ప్రచారం చేయడం ఉద్దేశపూర్వకమని ఆరోపించారు. అజీమ్ మహమ్మద్ అనే వ్యక్తి ద్వారా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు ప్రచారం చేస్తున్నారని, దీని వెనుక ఉన్న వ్యక్తుల వివరాలను విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. నీఐకి ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఆస్తపురం రమేష్, ఎం. డి. చాంద్, ఎం. డి. మిరాజ్, సయ్యద్ ఖలీల్, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ బీసీ సెల్ మీటింగ్‌లో రచ్చ.. మాజీ ఎమ్మెల్యే ముందే బాహాబాహీ!

- సమాచారం ఇవ్వలేదంటూ నేతల అభ్యంతరం..
- ప్రసంగాన్ని అడ్డుకున్న అసంతృప్త వర్గం
- ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఉద్రిక్త వాతావరణం..
- ఇరువర్గాల మధ్య తోపులాట, ఘర్షణ



పెద్దపల్లి, అక్టోబర్ 03 (సింగిడి): పెద్దపల్లి బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. నియోజకవర్గ స్థాయి బీసీ సెల్ సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలోనే ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, అనంతరం తోపులాటకు దారితీసిన ఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బీసీ సెల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రసంగిస్తుండగా కొందరు నాయకులు, కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. సమావేశం నిర్వహిస్తున్న విషయం తమకు ముందుగా తెలియజేయలేదని, ముఖ్య నేతలకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారని వారు ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో సభా ప్రాంగణంలో ఒక్కసారిగా నినాదాలు, వాగ్వాదం మొదలయ్యాయి. తొలుత మాటలకే పరిమితమైన వివాదం క్రమంగా ముదిరింది. ఇరువర్గాల నాయకులు, కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి అదుపుతప్పింది. ఒకరినొకరు తోసుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగి, చివరకు పరస్పరం దాడులు చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురికి గాయాలైనట్లు తెలిసింది. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైన సమావేశంలోనే ఘర్షణ చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు కొందరు నేతలు ప్రయత్నించినప్పటికీ కొద్దిసేపు ఉద్రిక్తత కొనసాగినట్లు సమాచారం. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

సమాచారం అందుకున్న పోలీసులు.. అదుపులోకి పరిస్థితి

ఘర్షణ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఆర్ఆర్ గార్డెన్స్‌కు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వేదికపైనే విభేదాలు బట్టబయలు

బీఆర్ఎస్ బీసీ సెల్ సమావేశం వేదికగా చోటుచేసుకున్న ఈ పరిణామం పెద్దపల్లి రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సమావేశ నిర్వహణ, సమాచారం ఇవ్వకపోవడం వంటి అంశాలపై మొదలైన వివాదం ఘర్షణకు దారితీయడం పార్టీలోని అంతర్గత విభేదాలను మరోసారి తెరపైకి తెచ్చింది.

రోడ్డు భద్రతలో రాజీకి తావులేదు..

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు!

ప్రమాదాల నివారణే

పోలీసుల ప్రధాన లక్ష్యం

మైనర్ల డ్రైవింగ్, రాంగ్‌సైడ్, ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక నిఘా

స్కూల్ వాహనాలపై నిరంతర తనిఖీలు..

విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని, అక్టోబర్ 03 (సింగిడి): రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.

భారీ వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

రహదారులపై భారీ వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ హెచ్చరికలు, కాషన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదకర మలుపులు, రద్దీ ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రమాదాలకు దారితీసే రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై ఎలాంటి వెనుకడుగు లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

విద్యార్థుల రవాణాపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఆటోలు, స్కూల్ వ్యాన్లు, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారా లేదా అనే అంశంపై తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల లైసెన్సులు, స్పీడ్ గవర్నర్లు, ఇతర భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

హెల్మెట్ నుంచి మైనర్ల డ్రైవింగ్ వరకు..

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, మైనర్ల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ఉల్లంఘనలను కట్టడి చేయాలని ఆదేశించారు. రహదారి భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.(ట్రాఫిక్ నిబంధనల అమలుతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కూడా ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు. వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు నిరంతరం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం సైతం ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

శాఖల సమన్వయంతో చర్యలు

ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే ప్రాంతాలను గుర్తించి అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ బ్లాక్‌స్పాట్లను గుర్తించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హనస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ అనిల్‌తో పాటు ట్రాఫిక్ ఎస్‌ఐలు పాల్గొన్నారు.



టీమిండియాకు ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం

- పాకిస్థాన్‌పై ఫైనల్లో విజయం
- భారత జట్టుకు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అభినందనలు



కరీంనగర్, అక్టోబర్3(సింగిడి): ఆసియా క్రీడల క్రికెట్ పోటీల్లో పాకిస్థాన్‌పై విజయం సాధించి స్వర్ణ పతకం కైవసం చేసుకున్న భారత పురుషుల క్రికెట్ జట్టుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత జట్టు సమష్టి ప్రదర్శనతో విజయం సాధించి స్వర్ణ పతకం అందుకోవడం దేశానికి గర్వకారణమన్నారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ అర్ధశతకాలతో బ్యాటింగ్‌లో రాణించగా, బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాకిస్థాన్‌ను లక్ష్యానికి దూరంగా నిలిపారని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆటగాళ్లు సమష్టిగా రాణించడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారని తెలిపారు. పాకిస్థాన్‌పై సాధించిన ఈ విజయం భారత క్రీడాభిమానుల్లో ఆనందాన్ని నింపిందన్నారు. భారత జట్టు ఆటగాళ్లు, శిక్షణ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన యాదగిరి సునీల్‌రావు భవిష్యత్‌లోనూ భారత క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సేవా సంకల్పంతో ఆలయాల శుద్ధి.. స్వచ్ఛతకు బీజేపీ శ్రేణుల పిలుపు

- పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి పునాది : కందుల సంధ్యారాణి
- చెత్తాచెదారం, పిచ్చిమొక్కల తొలగింపు..
- ఆలయ ప్రాంగణాల శుభ్రతతో భక్తులకు ఆహ్లాదకర వాతావరణం



గోదావరిఖని అక్టోబర్ 03 (సింగిడి): "సేవా సంకల్ప అభియాన్"లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచేదిశగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీరామచంద్ర మిషన్ పరిధిలోని శివాలయం, హనుమాన్ ఆలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్, కార్యక్రమ ఇన్‌చార్జి ఎల్తూరి రాజయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ పర్యవేక్షించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయాల చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు విగ్రహాలను శుద్ధి చేసి భక్తులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టారు.

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న లి"సేవా సంకల్ప అభియాన్"లిలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.సమాజ సంక్షేమం, అభివృద్ధితో పాటు పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందించాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. "స్వచ్ఛ భారత్" స్ఫూర్తిని ప్రజల్లో మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని సంధ్యారాణి అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత కార్యక్రమాలు మరింత విజయవంతమవుతాయని పేర్కొన్నారు.అంత్యోదయ స్ఫూర్తితో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయడంతో పాటు, అభివృద్ధి చెందిన "వికసిత్ భారత్" నిర్మాణం దిశగా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య, ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, బీజేపీ పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరిత, లేబర్ సెల్ కో-కన్వీనర్ చిలుముల నరేందర్, జిల్లా కమిటీ సభ్యురాలు జక్కుల పద్మ, బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు కోడూరు రమేష్, జక్కుల ప్రవీణ్, గజ్జల భాస్కర్, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, బెక్కం స్వప్న, బుంగ మహేష్, అక్కపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





కళ్యాణలక్ష్మి సృష్టికర్త కేసీఆర్‌కు పాలాభిషేకం..!!

16.78 లక్షల పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్‌దే

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్





గోదావరిఖని, అక్టోబర్ 3 (సింగిడి): కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించిన మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రామగుండంలో ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కేసీఆర్ హయాంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా సుమారు 16.78లక్షల పేదకుటుంబాలకు ఆర్థికసహాయం అందిందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. పేదింటి ఆడపిల్లల వివాహ భారాన్ని తగ్గించడంలో ఈ పథకాలు కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు.

పథకం అమలుపై ఆందోళన

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కళ్యాణలక్ష్మి అమలుపై పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొందని చందర్ అన్నారు. పథకం ప్రయోజనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతగిరిలో అభివృద్ధి జోరు

పలు పనులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శ్రీకారం.. ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష







కోదాడ, అక్టోబర్ 3(సింగిడి): అనంతగిరి మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా అమీనాబాద్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవ నాన్ని ప్రారంభించారు. అనంతరం వసంతా పురంలో నిర్మించిన జీపీ భవనం, మహిళా శక్తి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వసంతా పురం నూతన పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శైలజను సర్పంచ్ హోదాలో సీట్లో కూర్చోబెట్టారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లు భూక్య శైలజ,గోపతి లలిత, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, భానోత్ బాబు నాయక్, ముత్తినేని కోటేశ్వరరావు, హనుమంతు వెంకటేశ్వర్లు, భూక్య నాగరాజు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష

అనంతరం వసంతాపురంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులు, ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. కోదాడ నియోజకవర్గంలో రెండు విడతల్లో 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో 1,023 ఇళ్లు మంజూరు కాగా, 521 గృహప్రవేశాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మరో 3 వేల మంది లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోం దన్నారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు సొంతింటి కల సాకారం చేయాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రానికే ఆదర్శంగా 'గ్రీన్ కరీంనగర్'

పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం అభినందనీయం

జిల్లాకలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, అక్టోబర్3(సింగిడి): పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ట్రాన్స్‌జెండర్ల ఆధ్వర్యంలో చేపట్టనున్న 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రాన్స్‌జెండర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 'గ్రీన్ కరీంనగర్' పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందిన ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లలో అనేక మంది విద్యావంతులు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగినవారు ఉన్నారని తెలిపారు. తమ ప్రతిభకు తగిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టనున్న 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమానికి అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్, అటవీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని చెప్పారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రాన్స్‌జెండర్ సంఘం సలహాదారు ఈవీ శ్రీనివాసరావు, ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షురాలు ఆశ, ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధులు సింధు, రోహణ, వైష్ణవి, పూజ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులకు తిప్పలు

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగివస్తున్న వాహనదారులు
- సొంత ఖర్చుతో సూచికబోర్డులు ఏర్పాటుచేసిన సామాజిక కార్యకర్త



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3 (సింగిడి) : రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో వాహన దారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూరారం చౌరస్తా నుంచి బౌరంపేట్, శంబిపూర్, ఐడీఏ బొల్లారం, మియాపూర్ వైపు వెళ్లే మార్గంలో సూరారం గ్రామం విశ్వకర్మ కాలనీ ప్రాంతం దాటిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న విషయాన్ని ముందుగానే తెలియజేసే సూచికలు, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో భారీ వాహనాలతో పాటు చిన్న వాహనాలు సైతం సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొన్నది. వాహనదారుల ఇబ్బందులను గమనించిన మాజీ లారీ యజమాని, నార్త్ రన్ సిటీ ఇసుక లారీల సంఘం మాజీ కార్యదర్శి, సామాజిక--పర్యావరణ కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ స్పందించారు. అధికారుల కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతో మూడు సూచిక బ్యానర్లు ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు. సూరారం చౌరస్తా నుంచి కట్టమైసమ్మ ఆలయం--బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్ చౌరస్తా వరకు వెళ్లి ఎడమవైపు తిరిగి బౌరంపేట్, ఐడీఏ బొల్లారం, బాచుపల్లి వైపు వెళ్లాలని వాహనదారులకు సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్, బాబు, నవీన్‌కుమార్,కార్తీక్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తాము ఇబ్బంది పడుతున్నా ప్రజల భద్రత కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంపై స్థానికులు, వాహనదారులు రవీందర్ ముదిరాజ్‌ను అభినందించారు. ఇలాంటి బాధ్యతాయుతమైన వ్యక్తులు ఉన్నంతకాలం ప్రజా ప్రయోజనం, న్యాయం బతికే ఉంటాయి అంటూ పలువురు కోల రవీందర్ ముదిరాజ్ సేవలను కొనియాడారు.

జమ్మికుంటలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పర్యటన

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి: ఏసీపీ

స్పైసీ కిచెన్ యజమాని రాకేష్‌ను అభినందించిన ప్రశాంత్ రెడ్డి



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి): కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి శనివారం జమ్మికుంట పట్టణంలో పర్యటించారు. పట్టణంతో తనకున్న అనుబంధాన్ని చాటుకుంటూ స్థానికులు, యువతతో ఆత్మీయంగా మమేకమయ్యారు. పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్‌లో ఉన్న స్పైసీ కిచెన్‌ను సందర్శించిన ఆయన, అక్కడి యువతతో సరదాగా ముచ్చటించారు. ఏసీపీని చూసిన పలువురు యువకులు ఆయనతో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపగా, ప్రశాంత్ రెడ్డి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కొద్దిసేపు గడిపారు. జమ్మికుంటలో సీఐగా పనిచేసిన సమయంలో ప్రశాంత్ రెడ్డికి పట్టణ ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. అప్పట్లో ఆయన చేపట్టిన 'నిత్య జనగణమన' కార్యక్రమం ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రజలను సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా జమ్మికుంటకు విస్తృత ప్రచారం లభించింది.

స్వయం ఉపాధిని ప్రోత్సహించిన ఏసీపీ

స్పైసీ కిచెన్ పరిసరాలను పరిశీలించిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి హోటల్ యజమాని రాకేష్‌కు పలు సూచనలు చేశారు. హోటల్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, కస్టమర్లను ఆకట్టుకునేలా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. స్వయం ఉపాధి పొందుతూ తన కుటుంబానికి అండగా నిలవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పిస్తున్న రాకేష్‌ను ఏసీపీ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. తాము ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

'మళ్లీ వస్తా.. టీ, కాఫీ తాగుతా'

హోటల్ పరిసరాలను పూర్తిగా పరిశుభ్రంగా మార్చిన అనంతరం తాను మరోసారి వస్తానని ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అప్పుడు ఇక్కడ టీ, కాఫీ తాగడంతో పాటు అక్కడ ఉన్న వారందరికీ తనే స్వయంగా కాఫీ ఇప్పిస్తానని సరదాగా చెప్పడంతో అక్కడి వాతావరణం ఆత్మీయంగా మారింది. అనంతరం స్థానికులతో ఆయన కొద్దిసేపు సరదాగా మాట్లాడారు.

షహనాజ్ బేగంకు అంతర్జాతీయ శాంతి, ప్రతిభ పురస్కారం



అశ్వాపురం, (సింగిడి): మండల కేంద్రంలోని ఆరిఫా అండ్ రోషిని రీమా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగంకు అంతర్జాతీయ శాంతి మరియు ప్రతిభ పురస్కారం లభించింది. వంశీ ఈవెంట్స్ అండ్ మోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ శాంతి మరియు ప్రతిభ పురస్కారాలు–2026 కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్ర నాయక్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.అక్టోబర్ 2న హైదరాబాద్ కింగ్‌కోటి తిలక్ రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా ఆరిఫా అండ్ రోషిని రీమా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ అనాథలు, నిరాదరణకు గురైన వృద్ధులను చేరదీసి షహనాజ్ బేగం మానవతా దృక్పథంతో సేవలందిస్తున్నారు.కుల, మతాలకు అతీతంగా వృద్ధులకు ప్రేమానురాగాలు పంచుతూ వారికి అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. కన్నబిడ్డల ఆదరణకు దూరమై, జీవితంపై విరక్తి చెందిన వృద్ధులకు 'నేనున్నాను' అంటూ ఆశ్రయం కల్పిస్తూ వారికి అండగా నిలుస్తున్నషహనాజ్ బేగం సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ అండ్ కేర్ శ్రీనివాస్ ఆశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీనివాస్, జర్మన్‌టన్ హాస్పిటల్, అత్తాపూర్ నిర్వాహకులు డాక్టర్ ఇఫ్తికార్, నగర ప్రముఖులు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగుల అవసరాలకు అనుగుణంగా
ప్రత్యేక చికిత్స సౌకర్యాలు
సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): క్యాన్సర్ రోగులకు అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన, సమగ్ర క్యాన్సర్ చికిత్సలను అందిస్తుందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి క్లినికల్ డైరెక్టర్,మెడికల్ ఆంకాలజిస్ట్, హ్యూమటాలజిస్ట్ డాక్టర్ భరత్ ఎ. వస్వని అన్నారు . శనివారం జిల్లా కేంద్రంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక పరీక్షల ద్వారా ప్రతి రోగికి సరైన చికిత్స ప్రణాళికను తయారు చేస్తామన్నారు.క్లిష్టమైన కేసులను వివిధ విభాగాల నిపుణులైన వైద్యులతో కలిసి చర్చించి, ఉత్తమ చికిత్సను నిర్ణయిస్తామన్నారు . కీమోథెరపీ,టార్గెటెడ్ థెరపీ,ఇమ్యూనోథెరపీ,కార్ –టీ సెల్ థెరపీ వంటి అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు.రోగుల సౌకర్యం కోసం డే–కేర్ కీమోథెరపీ సేవలు అందిస్తామని, అవసరమైనప్పుడు రోబోటిక్ సర్జరీ, హిపేక్ వంటి ఆధునిక చికిత్సలు కూడా అందిస్తామన్నారు..ఆధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల సహకారంతో ప్రతి క్యాన్సర్ రోగికి సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు గుత్తా బ్రదర్స్ పరామర్శ



ఖమ్మం, (సింగిడి): ఇటీవల కాలంలో చిమ్మపుడి గ్రామం లో మరణించిన దసరద రాములు కుటుంబాన్ని మరియు మోదుగు ఆనందరావు కుటుంబాన్ని మాజీ వైస్ ఛైర్మా గుత్తా రవి , మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు పరామర్శించి చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాడా సానుభూతి తెలియపరిచారు గత 10నెలల కాలంలో చిమ్మపుడి గ్రామంలో సుమారు 36మరణాలు జరిగినవి ప్రతి కుటుంబానికి 50kg బియ్యం చొప్పున 18క్వింటాల బియ్యం ను గ్రామంలో గుత్తా వెంకటే శ్వర్లు ఇవ్వటం జరిగినది 9 ఏండ్లుగా చనిపోయిన ప్రతి కుటుంబాలకు 50kg ల బియ్యాన్ని ఇప్పడాన్ని గుత్తా ని హర్షించటం జరిగినది గ్రామం లో ఇంకా 200 కుట్టుమిషన్లు పంచటం 150మందికి కోలాటం నేర్పించటం 3 సంవత్సరాలనుండి 200మందిని తిరుమల తిరుపతి దేవస్థాన మాడవీదుల్లో కోలాటం ప్రదర్శన చేపించి దర్శనం చేసుకోటం వారి ప్రయాణ ఖర్చులు మొత్తం భరించటం జరుగుతుంది ఇలాంటి సేవలే కాకుండా పేదంటి నిరుపేద ఆడపిల్ల పెళ్లి చేసుకునే కుటుంబానికి మేనమామ లాగా పుస్తెలు మెట్టెలు చీరే సారె ఇచ్చి వారికీ ఆసరా గా ఆదుకుంటున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య దేశగాని నరసయ్య దంతాల వెంకటేష్ దొంతు సత్యనారాయణ మాజీ వార్డు సభ్యులు కాళంగి వీరబాబు మద్దుల నాగేశ్వరావు పోతురాజు రమేష్ కంపసాటి వేణు గంగిరెడ్డి విజయ్ రెడ్డి నారాపాక సిల్వరాజు ఆరెంపల వెంకన్న మల్లేష్ రమేష్ కిరణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

దర్గాలో మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్
ధ్యాప నిఖిల్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



కల్వకుర్తి,(సింగిడి): ఊర్కొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి--జడ్చర్ల ప్రధాన రహదారిపై వెలసిన హాజరత్ సయ్యద్ ఖాజా యూసుఫోద్దీన్ మిర్జాయి చిష్తీ ఖలందరి దర్గాలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ వర్కింగ్ అధ్యక్షులు ధ్యాప నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ధ్యాప నిఖిల్ రెడ్డి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు ధ్యాప నిఖిల్ రెడ్డిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్, నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం, యువజన విభాగం మండల అధ్యక్షులు గుంజ ఆదినారాయణ, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.

అర్హులైన దివ్యాంగులకు చేయూత
పింఛన్లు అందేలా పారదర్శకంగా ధ్రువీకరణ
పెద్దపాడు,వామనపల్లి గ్రామాల్లో పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్







గద్వాలబ్యూరో, (సింగిడి):అర్హులైన దివ్యాం గులకు ప్రభుత్వ పింఛన్లు అందేలా ధ్రువీకరణ ప్రక్రి యను నిబంధనల ప్రకారం పారద ర్శకంగా నిర్వహించా లని అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు అధికారులను ఆదేశించారు.ధరూర్ మండలంలోని పెద్దపాడు, వామనపల్లి గ్రామాల్లో శనివారం అదనపు కలెక్టర్ నర్సింగ రావు చేయూత దివ్యాంగుల పింఛన్లకు సంబంధించిన ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వ పింఛన్లు అందేలా ధ్రువీకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారద ర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ధ్రువీకరణ సందర్భంగా దివ్యాంగుల పింఛన్లకు సంబంధించిన వివరాలు, ధ్రువపత్రాలు తదితర అంశాలను పరిశీలించి,అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను నిబంధనల మేరకు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.అర్హత కలిగిన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ ప్రయోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ధ్రువీకరణ పూర్తయిన అనంతరం వివరాలను సంబంధిత రికార్డుల్లో సక్రమంగా నమోదు చేసి, డేటాను ఎప్పటికప్పుడు నవీకరించాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ మోహన్,ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,సంబంధిత అధికారులు,సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ విత్తనాలు
వడ్డేపల్లి వ్యవసాయ అధికారి రాధా.

గద్వాల బ్యూరో (సింగిడి):యాసంగి సీజన్లో రైతులు పంటలు సాగు చేసేందుకు సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వడ్డేపల్లి ఏవో జే రాధ శనివారం పేర్కొన్నారు పప్పు శనగ , జొన్న, మినుములు, మొక్కజొన్న విత్తనాలు ఉన్నాయని తెలిపారు కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు రైతు రిజిస్ట్రేషన్ ఐడి కార్డుతో సంబంధిత ఏఈఓ లను సంప్రదించాలన్నారు విత్తనాల నిల్వలు పరిమితంగా ఉన్నందున రైతులు వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.
విత్తనాల ఖరీదు వివరాలు
1. పప్పు శనగ NBE+ 49 రకము 752 ?/16kg
2. పప్పు శనగ NBE+ 42 రకము 1000?/25KG
3. మొక్కజొన్న DMH 206 రకము 360?/4KG
4. జొన్న జూఎ 41 రకము 160 ? /4KG
5. మినుములు VBN10 రకము 100?/4KG

రూ.19.59 కోట్ల ధాన్యం గల్లంతుపై సమగ్ర విచారణ
నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: సీపీఎం నేత అంతటి కాశన్న



తాడూరు, (సింగిడి): తాడూరు మండలంలోని శ్రీ లక్ష్మీనారా యణ అగ్రో ఇండస్ట్రీస్‌రైస్‌మిల్లులో ప్రభుత్వ ధాన్యం గల్లంతైన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం తాడూరు మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఎం ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు. అధికారుల తనిఖీల్లో సుమారు 8,755.883 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం కొరత ఉన్నట్లు గుర్తించారని, బహిరంగ మార్కెట్‌లో దాని విలువ సుమారు రూ. 19.59 కోట్లు ఉంటుందని కాశన్న తెలిపారు. ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లు మేనేజింగ్ పార్టనర్ పొనుగంటి సుధాకర్‌రావుతో పాటు మరో నలుగురు భాగస్వాములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి సంబంధించిన సొమ్ము రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని, గల్లంతైన ధాన్యానికి సంబంధించిన మొత్తాన్ని రికవరీ చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కాశన్న హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెనుపోతుల కాశన్న, కేవీపీఎస్ నాయకులు కుమార్, కర్రె శివ, కొమ్ము ఆంజనేయులు, తిరుపతయ్య, రాములు, కృష్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు సేవా సమితి ప్యానల్‌కు
రిటైర్డ్ ఎంప్లాయిస్ పూర్తి మద్దతు



నిజామాబాద్ప్రతినిధి, (సింగిడి): రెడ్ క్రాస్ ఎన్నికల్లో జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్స్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని రిటైర్డ్ ఉద్యో గస్తులను ఇందూరు సేవా సమితి కలిసి మా ప్యానల్ కు సహకరించాలని కోరడంతో శనివారం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున రిటైర్డ్ ఉద్యోగులందరూ ఇందూరు సేవా సమితి ప్యానల్‌కు పూర్తి మద్దతు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగస్తులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఎన్నికలు గత 30 సంవత్సరాలుగా ఇప్పటివరకు ఎప్పుడు ఎన్నికలు నిర్వహించలేరని, కొందరు వ్యక్తులే వారు వారికి అనుగుణంగా పదవులలో కొనసాగారని తెలిపారు. ఆసక్తి గలవారు స్వచ్ఛందంగా సేవ చేసే వారికి మద్దతు పలకడంతో మా వంతు సహకారం అందిస్తామని, ఇప్పటివరకు రెడ్ క్రాస్ ఎన్నికలు నిర్వహించకుండా వారికి అనుగుణంగా ఉన్నవారే కమిటీని ఏర్పాటు చేసుకొని, సామాన్య మానవులకు సేవా అందించకపోవడం పైన రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందూరు సేవా సమితి ప్యానల్‌సమాజానికి అవసరమైన సేవలు అందించేందుకు కృషి చేయడం సంతోషకరమైన విషయమేనని, అదేవిధంగా సమాజం నుండి కూడా సరైన వారికి మద్దతు పలుకుతూ నూతన కమిటీకి సహకరించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ కోరారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం
పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు



అశ్వాపురం, (సింగిడి): మండల పరిధిలోని తుర్రంవారిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు బానోతు అచ్చమ్మ, బానోతు శైలజ నూతన గృహాల్లో నిర్వహించిన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. నూతన గృహాల్లో కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ద్వారా గృహ వసతి కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, స్థానిక సర్పంచ్ కుంజా జాన్, ఉప సర్పంచ్ ధరావత్ హర్న నాయక్, ఊస అనిల్, ఆవుల రవి, తుము రాఘవులు, వేములపల్లి రమేష్, గాదే కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి తీరుతో ప్రజాస్వామ్యానికి విఘాతం
కాంగ్రెస్ తీరు మార్చుకోవాలి
ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం
సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో కూనంనేని



ఖమ్మం,(సింగిడి):బిజెపి తీరుతో ప్రజాస్వా మ్యానికి విఘాతం ఏర్పడిందని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రాథమిక హక్కుగా ఉన్న ఓటు హక్కును తొలగించడం నేరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. –బిజెపి మొత్తం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని అందుకే దేశ వ్యాప్తంగా ఓటు పరిరక్షణ పేరుతో ప్రజా ఉద్యమాలు రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ దేశంలో యువతలో ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అందుకే ప్రజా ఉద్యమాలు రూపుదిద్దు కుంటున్నాయని –జనీ కూడా ఇందులో భాగమేనని ఆయన తెలిపారు. బిజెపి నేరాన్ని సైతం చట్టబద్దంగా మార్చిందని దీని వల్ల దేశంలో ఆర్థిక –నేరాలు పెరుగుతున్నాయన్నారు. కేవలం అతి కొద్ది మంది చేతుల్లో 90 శాతం సంపద పోగుబడిందని ఆయన ఆరోపించారు. కొంత మంది మేధావులు పేదలకు సంక్షేమంపై వితండ వాదం చేస్తున్నారు కానీ లక్షల కోట్ల రూపాయలు సంపన్న వర్గాలకు రాయితీల పేరుతో రద్దు చేస్తే ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. ఇప్పుడు చట్టాలు అవినీతి పరులకు చుట్టంగా మారాయని ఆయన తెలిపారు. వేతనాలు అతి తక్కువగా ఉండటం, ధరలు పెరుగుతుండటం ప్రజలను ఇబ్బందులు పెడుతుందని ధరల –నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ తన తీరు మార్చుకోవాలన్నారు. ప్రజలకు జవాబుదారి తనం వహించడం లేదని కేవలం విపక్షాలపై దాడి మాత్రమే ప్రభుత్వ పని కాదన్నారు. ఆర్థికంగా లోటు ఉన్న ప్రజల సంక్షేమాన్ని విస్మరించరా దన్నారు. సంక్షేమ కార్యక్ర మాల అమలులో ఈ ప్రభుత్వం విఫలమవుతుందన్న భావన ప్రజల్లో బలపడుతుందని ఆరు గ్యారెంటీల అమలుకు ఈ ప్రభుత్వం పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 22ఎల్లో పేదలకు అన్యాయం జరిగితే సహించబోమన్నారు. ఈ నేపంతో దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకుంటే భూ పోరాటం తప్పదని కూనంనేని హెచ్చరించారు. పింఛన్ల పెంపు, ఫీజు రీయంబర్స్మెంట్ పాటు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టిసి ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ దాని మిత్రపక్షాల –విజయం కోసం సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాట మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. ప్రజా ఉద్యమ నిర్మాణంతోనే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ఈ –సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వైభవానికి అల్లీపురం వేదిక
20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం
12న అంగరంగ వైభవంగా భూమిపూజ
అమరావతి ఆలయ నమూనాలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం

ఖమ్మం,(సింగిడి): ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించేలా అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ఆలయానికి కేటాయించిన భూమి విలువ సుమారు రూ. 100 కోట్ల వరకు ఉంటుందని చెప్పారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి రాముడు కొలువైన ఖమ్మం జిల్లాలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. ఆలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భక్తి భావంతో ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. భూ సేకరణను విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డిని అభినందించారు.

12న భూమిపూజ

ఈ నెల 12న అల్లీపురంలో ఆలయ నిర్మాణానికి అంగరంగ వైభవంగా భూమిపూజ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతిలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాలోనే అల్లీపురం ఆలయాన్ని నిర్మించనున్నామని, ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా పనులు చేపడతామని చెప్పారు. భూమిపూజ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఖమ్మంతో పాటు నల్గొండ, వరంగల్ తదితర జిల్లాల నుంచి భక్తులు వచ్చేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు.



ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఖమ్మం

ఖమ్మం నగరంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయం, స్వామినారాయణ విద్యా సంస్థ తదితర నిర్మాణాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. వీటితో నగరంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పర్యాటకుల కోసం విశాలమైన పార్కింగ్‌తో హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు.ధంసలాపురం ఎగ్జిట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్వామినారాయణ విద్యా సంస్థ, ఇస్కాన్ ఆలయం, శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణను రైతులతో సమన్వయం చేసుకుని పూర్తి చేసిన అదనపు కలెక్టర్‌ను మంత్రి అభినందించారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఖమ్మం నగరానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి అనువైన స్థలాన్ని గుర్తించి భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్‌వే, కేబుల్ బ్రిడ్జి, మెడికల్ కాలేజీ, మున్నేరు రిటైనింగ్ వాల్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం ప్రాంతంలో గుర్తించిన అక్రమ మైనింగ్‌పై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పటిష్ట ఏర్పాట్లు....

ఆలయ భూమిపూజకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపడతామని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తిచేసి ఖమ్మం నగరానికి తలమానికంగా నిలిచేలా కృషి చేస్తామన్నారు. అల్లీపురం ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక ప్రాంగణంగా మారేలా ఆలయ నిర్మాణం చేపడుతున్నామని సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఆలయ నిర్మాణం టీటీడీ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఉంటుందని రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో
'బాణం' గుర్తుకు ఓటేయండి
నాగర్‌కర్నూల్ డిపోలో TWU-SWF-SWU ఐక్య కూటమి ప్రచార జాతా



నాగర్‌కర్నూల్ ,(సింగిడి): ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో TWU, SWF(CITU), SWU(INTUC) ఐక్య కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో ఎదుట ప్రచార జాతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ముఖ్యఅతిథులుగా TWU రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగయ్యగౌడ్, TWU రీజినల్ అధ్యక్షుడు వి.ఎస్. నారాయణ, SWF రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభాకర్ హాజరై ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. దశాబ్దం తర్వాత జరుగుతున్న ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు కీలకమైనవని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో యూనియన్లను అణచివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు రెండు పీఆర్సీలు, డీఏలు చెల్లించడంతో పాటు యూనియన్ ఎన్నికలకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. అక్టోబర్ 9న జరిగే యూనియన్ ఎన్నికల్లో డిపో ఉద్యోగులు తమ రెండు ఓట్లను బాణం గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. TWU డిపో అధ్యక్షుడి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిపో కార్యదర్శి, చైర్మన్, SWF డిపో అధ్యక్ష, కార్యదర్శులు, రీజినల్ నాయకులు, గ్యారేజీ, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్మ సత్యంపై చర్యలు తీసుకోవాలి
ఆర్యవైశ్య సంఘం నాయకులు నిరసన



కల్వకుర్తి,(సింగిడి):కల్వకుర్తి ఆర్యవైశ్యులను కించ పరిచేలా మాజీ మ

మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం మనమందరం వారి బాటలోనే నడుద్దాం

● రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ ప్రతినిధి అక్టోబర్3(సింగిడి): మహాత్మా గాంధీ ఆశయాలు పూర్తిగా సాధించేందుకు అందరూ వారి బాటలో నడవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న పూజ్య బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ శాంతియుత వాతావరణం లో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో ముఖ్య పాత్ర పోషించారని , స్వరాజ్యం రాకముందే కుల వివక్షతకు వ్యతిరేకంగా మతసామరస్య సాధనకు, అన్ని మతాలను గౌరవిస్తూ పోరాటం చేశారని చెప్పారు. గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బాపూజీ చెప్పారని, వారి ఆదర్శాలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం



మూసి దగ్గరలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరున మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంకల్పించిందని తెలిపారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ మహాత్మా గాంధీ బాటలో నడుస్తూ గ్రామపంచాయతీ నిధులను నేరుగా సర్పంచ్ ల ఖాతాలో జమ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గాంధీజీ ఆశయాలు పూర్తిగా సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో కుల, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహానీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. మోహన్ దాస్ కరం చంద్ గాంధీగా, తర్వాత మహాత్మా గాంధీగా ఆయన పేరుగాంచారని, అహింస పద్ధతిలో పోరాటాన్ని చేస్తే తప్పక విజయం సిద్ధిస్తుందన్న గొప్ప విషయాన్ని చాటిచెప్పారని, వారి ఆశయాలు ఇప్పటి తరానికి ఆదర్శమని, నవ సమాజ నిర్మాణంలో సమానత్వ సాధనకు, లింగ సమానత్వానికి వారి ఆశయాలు తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలలో గాందేయత్వం స్పష్టంగా గోచరిస్తుందని, పథకాలాన్ని నిరుపేద, అవసరమున్న వారికే ఉండాలన్న వారి ఆశయాలను నెరవేర్చేందుకు ఉదాహరణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చరత్ చంద్ర పవర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,కార్పొరేటర్ కవిత ,దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, స్థానిక తహసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

గాంధీజీ ఆశయాలు దేశానికి మార్గదర్శకాలు

● ప్రిన్సిపాల్ వి. వెంకటేషులు

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్3 (సింగిడి): గాంధీజీ ఆశయాలు నేటి భారతదేశానికి మార్గదర్శకాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ ప్రొఫెసర్ వి. వెంకటేషులు అన్నారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గాంధీ, అంబేద్కర్ కల్నల్ సంతోష్ బాబు విగ్రహాలకు ఎన్ సి సి,ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ చరిత్రలో రాజ్య హింసను అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు అహింసను శక్తివంతమైన ఆయుధంగా మలుచుకున్న గొప్ప నాయకుడు గాంధీ అని అన్నారు. పారిశుద్ధ్య విషయంలో గాంధీజీకి ప్రత్యేకమైన దృక్పథం ఉందని పరిశుభ్రత అనేది ప్రభుత్వ బాధ్యత కాదని ప్రతి వ్యక్తి బాధ్యత అనే సిద్ధాంతాన్ని దేశానికి చాటి చెప్పారని తెలిపారు. గాంధీ జయంతి రోజు ఆయనను స్మరించుకోవడమే కాకుండా గాంధీ నమ్మిన మానవతా విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనంతరం కళాశాల



ఆవరణలో విద్యార్థులచే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సింగ్ మధు, ఎన్. సి సి కోఆర్డినేటర్ నాగు నాయక్, క్యాడట్స్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

ఆర్యవైశ్యజిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ రామ్మోహన్ రావు



వరంగల్, అక్టోబర్3(సింగిడి): మహాత్మా గాంధీ సత్యం అహింస శాంతి సామరస్యాన్ని ఆయుధాలుగా చేసుకొని దేశ స్వతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించారని రామ్మోహన్ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం అహింస మార్గాలు నేటికీ సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన సమానత్వం తో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు తోట సురేష్ మహిళా అధ్యక్షురాలు పడకండి జ్యోతి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పబ్బతి నాగభూషణం, పట్టణ యూత్ అధ్యక్షులు ఐత వెంకటేశ్వర్లు, హనుమకొండ మండల అధ్యక్షులు అంచూరి విజయకుమార్, వాసవి క్లబ్ హనుమకొండ అధ్యక్షులు చెట్ల సత్య ప్రకాష్ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహాత్మా గాంధీ మార్గంలోనే నడుద్దాం



మిర్యాలగూడ అక్టోబర్3(సింగిడి): మాత్మ గాంధీ మార్గంలోనే మనమందరం నడవాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలో సాగర్ రోడ్డులో గల జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు...అనంతరం కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి , కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధనకై పోస్ట్‌కార్డుల ఉద్యమం

మిర్యాలగూడ అక్టోబర్3(సింగిడి): జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టి యు డబ్ల్యూ జే – 143 యూనియన్ ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలు చేపట్టారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జర్నలిస్టుల హెల్త్ కార్డుల సాధనకై పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. గాంధీ జయంతి సందర్భంగా సాగర్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు రాస్తూ నిరసన తెలిపారు. జర్నలిస్టులందరికీ ఉచిత హెల్త్ కార్డులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అన్న బోయిన మట్టయ్య, జిల్లా వర్కింగ్ సెక్రెటరీ మల్లె నాగిరెడ్డి, జిల్లా నాయకులు విరగని లక్ష్మణ్, బొంగరాల మట్టయ్య, నియోజకవర్గ అధ్యక్షులు జంగా లక్ష్మణ్ యాదవ్, యూనియన్ నాయకులు కందుకూరి సుదర్శన్, మంద లక్ష్మణ్ , బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ దుర్గయ్య, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జైలు జీవితం పూర్తి చేసుకున్న ఖైదీలలో మార్పు రావాలి

● జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

నలగొండ ప్రతినిధి అక్టోబర్3(సింగిడి): జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని జీవించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఖైదీలకు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖైదీలలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ముందుగా అ మార్పు తనలోనే రావాలని, గతంతో పోలిస్తే సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు వచ్చాయని, ఒకప్పుడు చదువు అంతగా ఉండేది కాదని, ప్రస్తుతం అందరూ చదువుకోవాలని కోరుకుంటున్నారని, జైలులో చదువు రాని ఖైదీలు తప్పనిసరిగా చదువు నేర్చుకోవాలని, జిల్లా యంత్రాంగం తరపున బోధకులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమాజానికి తగ్గట్టుగా అందరూ నడవడికను మార్చుకోవాలని, చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని చెప్పారు. "పాఠశాలలో ఎక్కువ మంది ఉండాలి, జైల్లో తక్కువ మంది ఉన్నప్పుడే" ఆ సమాజం బాగుపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఖైదీలకు జైలులో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నదని,



వాటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని, శిక్ష అనుభవించి బయటికి వచ్చిన ఖైదీలు ఒక లక్ష్యంతో జీవించాలని, స్వయం ఉపాధి చూసుకోవాలని ,ప్రభుత్వం కూడా స్వయం ఉపాధి కల్పించేందుకు సహకరిస్తుందని తెలిపారు. జైల్లో మంచి అలవాట్లను నేర్చుకుని మంచి మనిషిగా బయటకు రావాలని ఆయన పిలుపునిచ్చారు .జిల్లా మొదటి అడిషనల్ సెషన్స్ జడ్జి కె. కవిత మాట్లాడుతూ జైల్లో ఖైదీలకు అనేక సౌకర్యాలు ఉన్నాయని, ఖైదీలు వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఓపికగా ఉండి సంస్కారవంతులై జైలు నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ ,సీనియర్ సివిల్ జడ్జి హిమబిందు మాట్లాడుతూ ఖైదీలు మానవతా విలువలు నేర్చుకోవాలని, వారిని వారే మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చదువురాని వారు చదువుకోవాలని, జైల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ జైలు సూపరింటెండెంట్ కే. ఆనందరావు, జిల్లా జైలు డాక్టర్ కిరణ్, జైలర్ అచ్చయ్య,బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



చింతపల్లి, అక్టోబర్3(సింగిడి): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, ఎస్సై ముత్యాల రామమూర్తి, హోమంతాలపల్లి సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్, మండల బీజేపీ అధ్యక్షుడు సముద్రాల నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జి. రవి, ఉప సర్పంచ్ ఎండి. రెహానా, సిద్దిక్ బాబా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలోని గోడకొండ్ల గ్రామంలో సర్పంచ్ కాశగోని వెంకటయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి ఆయనకు నివాళులర్పించారు. గడియ గౌరారం గ్రామంలో సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు, ఎంపీడీవో సుజాత తదితరులు మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని నిరసన ర్యాలీ



మిర్యాలగూడ అక్టోబర్3(సింగిడి): మిర్యాలగూడలో ప్రజాసంఘాల ఐక్యవేదిక, వామపక్షాల ఆధ్వర్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2న నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం నుంచి రైతు మార్కెట్ మీదుగా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ ముప్పా రామారావు బీసం రామయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యత వహించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను పరిరక్షించేందుకు ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. 2024 నుంచి ఎన్నికల కమిషన్ వ్యవహారాలపై వస్తున్న ఆరోపణలకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాడి రాజు, సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐ నాయకులు వస్కుల మట్టయ్య, సీపీఎం రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, అంబటి నాగయ్య, కస్తూరి ప్రభాకర్, వై. భిక్షమయ్య, మోహన్‌రావు,జన విజ్ఞాన వేదిక కందుకూరి సుదర్శన్, యశ్వంత్, ఖాదర్, పాషా, కరీం తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

● ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు

హన్మకొండ, అక్టోబర్3(సింగిడి): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రంరెడ్డి గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులు ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, శాంతి, సత్యాగ్రహం వంటి గొప్ప సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ



స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యతలను కాపాడుతూ గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యేలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి



హన్మకొండ, అక్టోబర్3(సింగిడి): జాతిపిత మహాత్మా గాంధీజీ జన్మదినం సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీసీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ విధులు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత,అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, ఏఆర్, సివిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

రాష్ట్ర క్రీడలకు జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

ఆలేరు, అక్టోబర్3 (సింగిడి): యాదాద్రి భువనగిరి జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక కార్యక్రమం శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది క్రీడాకారిణులు ఎంపికకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ జనగామ ఉపేందర్‌రెడ్డి తొలుత మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలికల కబడ్డీ జట్టు ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఎంపికైన



క్రీడాకారిణులు ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులకు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటేందుకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన బాలికలను గుర్తించి వారికి క్రీడల్లో తగిన అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కబడ్డీ వంటి క్రీడల ద్వారా బాలికల్లో క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమానికి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షత వహించారు. కోశాధికారి గంధమాల కుమార్, టెక్నికల్ కమిటీ చైర్మన్ సింగం విజయ్‌కుమార్, అచ్చిన సురేందర్, మంగళగిరి నరేష్, సంగం రాకేష్, పల్లె రమేష్‌రెడ్డి, స్వాత్విక, విజయలక్ష్మి, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు సంపత్, రవికుమార్ పాల్గొన్నారు.

గాంధీజీ అహింస శక్తివంతమైన ఆయుధం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్3(సింగిడి): మానవ చరిత్రలో రాజ్య హింసను అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు అహింసను శక్తివంతమైన ఆయుధంగా మలుచుకున్న గొప్ప నాయకుడు జాతిపిత మహాత్మ గాంధీ అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ 157 వ జయంతి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు నేటి భారతావనికి మార్గదర్శకాలని పారిశుధ్య విషయంలో గాంధీజీకి ప్రత్యేకమైన దృక్పథం ఉందని పరిశుభ్రత అనేది ప్రభుత్వ బాధ్యత కాదని ప్రతి వ్యక్తి బాధ్యత అనే సిద్ధాంతాన్ని దేశానికి చాటి చెప్పారని తెలిపారు. జయంతి వర్ధంతి వేడుకలలో వారిని స్మరించుకోవడమే కాకుండా వారి మానవతా విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారని జై జవాన్ జై కిసాన్ లాంటి నినాదాన్ని ఆ రోజుల్లోనే దేశానికి పరిచయం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్,డిఆర్ఓ ప్రేమ్ రాజ్,డిఎంహెచ్ఓ వెంకటరమణ, యు డి ఎస్ సి కార్పొరేషన్ రాగి ఉపేందర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం, పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శ్రీకారం



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : కరీంనగర్ నగరపాలక సంస్థను తెలంగాణలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. శనివారం 3, 11, 29వ డివిజన్లలో పర్యటించిన మేయర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 11వ డివిజన్ కట్టరాంపూర్‌లో పట్టణాభివృద్ధి సంస్థ నిధులు రూ. 3 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి, స్థానిక పార్కులో వ్యాయామ పరికరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 3వ డివిజన్ మాణిక్యేశ్వర్‌నగర్‌లో నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ. 24.30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. 29వ డివిజన్ కిసాన్‌నగర్, మింగని వాడ ప్రాంతాల్లో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధులు రూ. 70 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. 28, 29వ డివిజన్ల పరిధిలో హనుమాన్ దేవాలయం సమీపంలో రూ. 56 లక్షలతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో రహదారులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు ,అధికారుల సమన్వయంతో కరీంనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి రమణారెడ్డి, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఈ హెచ్ఎస్ వరప్రదాయిని

అపోలో రీచ్, మెడికవర్, స్టార్ ఆసుపత్రుల సందర్శనలో సంతృప్తి వ్యక్తం చేసిన ఉద్యోగులు, వైద్య సేవలపై ఎంప్లాయీస్ జేఏసీ పరిశీలన

కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ హెచ్ఎస్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పలువురు ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో, చైర్మన్ మారం జగదీశ్వర్ పర్యవేక్షణలో నగరంలోని పలు ఆసుపత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల యాజమాన్యాలతో ఈ హెచ్ఎస్ అమలు తీరు, ఉద్యోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స సమయంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. సన్‌రైజ్ ఆసుపత్రిలో నిర్వహించిన ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మారం జగదీశ్వర్ పాల్గొన్నారు. ఈ హెచ్ఎస్ పరిధిలో ఆసుపత్రిని చేర్చే అంశంపైనా చర్చ జరగగా, ఉద్యోగులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. అపోలో రీచ్, మెడికవర్, స్టార్ ఆసుపత్రులను సందర్శించిన జేఏసీ ప్రతినిధులు చికిత్స పొందుతున్న ఉద్యోగులు, రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. హృదయ సంబంధిత చికిత్సలు, మోకాలి మార్పిడి వంటి శస్త్రచికిత్సలకు మెరుగైన సేవలు అందుతున్నాయని వారు తెలిపారు. ఈ హెచ్ఎస్ నిబంధనల ప్రకారం అదనపు రుసుములు వసూలు చేయకుండా వైద్యం అందిస్తున్నట్లు ఆసుపత్రుల యాజమాన్యాలు వెల్లడించాయి. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ హెచ్ఎస్ సేవల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా జేఏసీ దృష్టికి తీసుకురావాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మవద్దని సూచించారు. ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు, ఉద్యోగ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్ మాడిపెల్లి కాళీచ రణ్‌గౌడ్ మాట్లాడుతూ,వైద్యులు ప్రాణదాతలని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో సేవలందిస్తున్న వైద్యులు, ఆసుపత్రుల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ హెచ్ఎస్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎన్జీవో ల సంఘం జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, డీఎం హెచ్ఓ రాజ్‌గో పాల్‌రావు, ఈ హెచ్ఎస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ రాజు, వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు, వైద్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు 'ఏకం' వేదిక

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న మహిళలకు ప్రోత్సాహం అవసరం

మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : మహిళా పారిశ్రామికవేత్తలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో 'ఏకం' సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉత్పత్తుల ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కటింగ్ అనంతరం వివిధ స్టాళ్లను సందర్శించిన ఆయన మహిళా పారిశ్రామికవేత్తలు రూపొందించిన ఉత్పత్తులను పరిశీలించారు. చేతితో తయారు చేసిన కళాకృతులు, చీరలు, గాజులు, మెహందీ ఉత్పత్తులు, మహిళలు, గృహాలకు అవసరమైన వస్తువులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. తయారీదారుల నుంచే నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం కల్పించడం ప్రదర్శన ప్రత్యేకతగా నిలిచింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వివిధ ఉత్పత్తులను అందుబాటులో ఉంచామని నిర్వాహకులు తెలిపారు. స్వయం ఉపాధితో ముందుకు సాగుతున్న మహిళలకు 'ఏకం' చక్కటి వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజలు ప్రదర్శనను సందర్శించి మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలని కోరారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనకు లభించే స్పందన ఆధారంగా భవిష్యత్తులో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే.. పిల్లల భవిష్యత్తు బంగారం

పోషకాహారం తోనే బలమైన తరం

ఆరోగ్యవంతమైన పిల్లలే బలమైన భవిష్యత్తుకు పునాది

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి) : తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల భవిష్యత్తు బంగారం అవుతుందని పోషకాహారంతోనే బలమైన తరం ఏర్పడుతుందని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. అంగన్వాడీ పోషణ మాసం సందర్భంగా జమ్మికుంట కె.వి.కె లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తల్లి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తుందని తల్లులు బాగుంటేనే పిల్లలు కూడా సమర్థవంతంగా బలంగా పెరుగుతారని దానితో వారి భవిష్యత్తు కూడా బాగుంటుందని తెలిపారు. రాబోయే తరానికి ఆరోగ్యవంతమైన పిల్లలను అందించాలని ప్రతి తల్లి పోషక విలువలతో ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని పిల్లలకు కూడా పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. తల్లి పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి తల్లి నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు పోషకమైన ఆహారం పెట్టడం వల్ల ఆసుపత్రుల ఖర్చు తగ్గుతుందని ఆరోగ్యంగా ఉంటారని అందుకు నిదర్శనమే మనం కోవిడ్ సమయంలో తీసుకున్న పౌష్టిక ఆహారం తో ఆరోగ్యంగా జీవించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంగన్వాడి సెంటర్‌లో పనిచేస్తున్నప్రతి టీచర్ ఆయాలు మొహమాట పడకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదా మీ స్థానిక కౌన్సిలర్ దృష్టికి సమస్యలను తీసుకువచ్చిన వాటిని పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ ఎంపీడీవో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వ్యాసరచనలో

అల్ఫోర్స్ విద్యార్థినికి ద్వితీయ బహుమతి

భౌతికశాస్త్రంపై వ్యాసరచనలో ప్రతిభ ఆండ్రియ మదన్ జోస్‌కు ఖనందనలు



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి భౌతికశాస్త్ర వ్యాసరచన పోటీలో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఆండ్రియ మదన్ జోస్ ద్వితీయ బహుమతి సాధించింది. విద్యారుల విభాగంలో జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించడం అభినందనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భౌతికశాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు వివిధ స్థాయిల్లో నిర్వహించే ప్రదర్శనలు, పోటీ పరీక్షలకు సమర్థంగా సన్నద్ధం కావచ్చని తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తు న్నాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో అక్టోబర్ 2 నుంచి 6వ తేదీ వరకు జరుగుతున్న ఐఏపీటీ జాతీయ మహాసభల్లో విజేతకు నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థినిని పుష్పగుచ్ఛంతో అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఉమంగ్'

నూతన విద్యార్థినుల స్వాగత వేడుకలు

విద్యతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి,

కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అఫ్సరి ఉస్మానీ



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కరీంనగర్‌లో వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో నూతన విద్యార్థినులను ఆహ్వానిస్తూ 'ఉమంగ్' పేరుతో నూతన విద్యార్థినుల స్వాగత వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అఫ్సరి ఉస్మానీ హాజరై విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో లభించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి దాస్యం సేనాధిపతి, గౌరవ అతిథి డా. గుండా శంకర్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల నియంత్రణాధికారి డా. జి. శ్రీనివాస్, అంతర్గత నాణ్యతా హామీ విభాగం సమన్వయకర్త డా. ఎం. కల్పన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. వాణిజ్యశాఖ ఇన్‌చార్జి డా. బి. రజని దేవి మాట్లాడుతూ, విద్యతో పాటు సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకలతో నూతన, సీనియర్ విద్యార్థినుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో వాణిజ్యశాఖ అధ్యాపకులు జె. స్వప్న, ఎస్. సుధామ, ఆర్. సతీష్, కె. అనూష, ఎం. సృజన, సి. హెచ్. రమ్య, టి. కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



జమ్మికుంట, అక్టోబర్ 3(సింగిడి) : జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి నివాసి అయిన ఊర సంపత్ రావు కు చెందిన సుమారు రూ. 70 వేల రూపాయల విలువచేసే ఎద్దు శుక్రవారం సాయంత్రం పాపక్కపల్లి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లే గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సరైన రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకరంగా ఉన్న వైర్లు, పరికరాలను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. విద్యుత్ ఘాతంతో ఎద్దును కోల్పోయిన రైతు సంపత్ రావు కు విద్యుత్ శాఖ తరపున తగు నష్టపరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో పశువులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

నోటీసులు అందిన ఓటర్లు ఆధారాలు సమర్పించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి, ఈఆర్ఓ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందిన ఓటర్లు సంబంధిత ఆధార పత్రాలు సమర్పించి విచారణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఈఆర్ఓ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, మండల రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో నోటీసులపై విచారణ, ఆన్‌లైన్ నమోదు, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా అనంతరం నోటీసులు అందిన వారు ఇంటింటికీ వచ్చే బూత్ స్థాయి అధికారులకు అందుబాటులో ఉండి, సరైన ఆధార పత్రాలు సమర్పించి విచారణ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఆధారాలు సమర్పించని పక్షంలో నిబంధనల ప్రకారం ఓటు తొలగించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్‌బుక్ తదితర 12 రకాల పత్రాలను సమర్పించి సహకరించాలని సూచించారు. ముసా యిదా జాబితాలో పేరు లేని వారు ఆధార పత్రాలతో ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరణించిన ఓటర్లకు బూత్ స్థాయి అధికారుల ద్వారా వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేసి, నిబంధనల ప్రకారం వారి పేర్లను తొలగిస్తామని తెలిపారు. నోటీసులు అందిన సుమారు 20 వేల మంది ఓటర్ల విచారణను వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు మహమ్మద్ సిరాజ్ ఉస్సేన్, నాంపల్లి శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, మాజిద్ ఉస్సేన్, మండల రెవెన్యూ అధికారులు నర్సింగ రావు, రాజేష్, రాజ్యలక్ష్మి, అధికారులు సంపత్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

సంపత్‌కుమార్‌కు 'ప్రాణదాత' పురస్కారం

25 సార్లు రక్తదానం. విద్యార్థుల్లో రక్తదానంపై అవగాహనకు కృషి



కరీంనగర్, అక్టోబర్3 (సింగిడి) : జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి, విద్యా సమన్వయకర్త బండి సంపత్‌కుమార్‌కు 'ఆసరా ప్రాణదాత 2026' పురస్కారం లభించింది. ఆపద సమయంలో 25 సార్లు రక్తదానం చేయడంతో పాటు, కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో విద్యార్థులను ప్రోత్సహించినందుకు కరీంనగర్‌కు చెందిన ఆసరా ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్, పరిపాలనాధికారి బి. శ్రావణ్‌కుమార్, వాణిజ్య విభాగాధిపతి, జాతీయ సేవా పథకం అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపీకృష్ణతో పాటు అధ్యా పకులు సంపత్‌కుమార్‌ను అభినందించారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర

ఉపాధ్యక్షులు గా.. బొడ్డుపల్లి సంపత్



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి) : తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సమావేశం శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరుగగా. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన బొడ్డుపల్లి సంపత్ ని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నికైన సంపత్ ని అభినందించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెటుకుంటానని ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

సొంత ఖర్చుతో బోర్ చుట్టూ ప్లాట్ ఫారం నిర్మాణం

మహిళల నీటి కష్టాలకు కౌన్సిలర్ ఫిరోజ్ చొరవతో పరిష్కారం



జమ్మికుంట, అక్టోబర్ 3 (సింగిడి) : పట్టణంలోని 7 వ వార్డు దుర్గ కాలనీ లో బోర్ వద్ద కొంతకాలంగా నీరు నిలిచి బురదమయంగా మారడంతో నీళ్లు పట్టుకునేందుకు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన వార్డు కౌన్సిల ర్ ఫిరోజ్ తన సొంత ఖర్చుతో బోర్ చుట్టూ ప్లాట్‌ఫారం నిర్మించారు. ప్లాట్‌ఫారం నిర్మాణం పూర్తవడంతో బోర్ పరిసరాలు మెరుగుపడి, మహిళలు సులభంగా నీళ్లు పట్టుకునే అవకా శం కలిగింది. సమస్యను గుర్తించి వెంటనే స్పందించి సొంత ఖర్చుతో పనులు చేపట్టిన కౌన్సిలర్ ఫిరోజ్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.

వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ఫిరోజ్

తనపై నమ్మకంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధమ కర్తవ్యమని కౌన్సిలర్ ఫిరోజ్ తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా వార్డులో సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని నాపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటానని ఫిరోజ్ తెలిపారు.

విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలి

చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష సాధన పై దృష్టి సారించాలి

ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్ డే లో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్





జమ్మికుంట, అక్టోబర్ 3(సింగిడి) : విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ అన్నారు. జమ్మికుంట వోకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన హాజరై నూతన విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వోకేషనల్ కళాశాల విద్యార్థులతో కళకళలాడుతూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. కళాశాలను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థి జీవితం భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ఇంటర్, డిగ్రీ వంటి విద్యా దశలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాల్లోనూ చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కోరారు. యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని ఆయన సూచించారు. ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత ఆకర్షితులు కావద్దని, అనవసర విషయాలపై దృష్టి పెట్టకుండా విద్య, ఉద్యోగం, భవిష్యత్తు లక్ష్యాలపై ఏకాగ్రత చూపాలని అన్నారు. విద్యార్థి దశలో సమయం ఎంతో విలువైనదని, ఈ దశలో వేసే ప్రతి అడుగు భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్నవారు భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించి, కుటుంబ బాధ్యతలు చేపట్టి సమాజంలో మంచి పేరు సంపాదించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందుకోసం ఇప్పటి నుంచే కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వోకేషనల్ కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థులను సమీకరించి విద్యాసంస్థను ముందుకు తీసుకెళ్తున్న యాజమాన్యం కృషి అభినందనీయ మన్నారు. విద్యార్థులు కూడా జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన విద్యార్థులం దరికీ స్వాగతం పలుకుతూ, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తనను ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కుమార్, వోకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుదలతో పతకం దిశగా..
సిరికొండ శ్రీ విద్య



బుగ్గారం, (సింగిడి): బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన గజ్జెల శ్రీ విద్య టేబుల్ టెన్నిస్ 70వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో సిరికొండ గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం శ్రీ విద్యను ఘనంగా సన్మానించి అభినందించింది. సర్పంచ్ పంచిత ధర్మరాజు మాట్లాడు తూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీ విద్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి..
ఎంపీడీవో క్రాంతి కుమార్
తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి



మల్హర్, (సింగిడి): గాంధీ జయంతి సంద ర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) క్రాంతి కుమార్ సర్పంచ్, బండి స్వామి, ఉపసర్పంచ్, బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



పెద్దపల్లి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శిగా పసుల శివ

మహాముత్తారం, (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పసుల శివకు పెద్దపల్లి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నియామకం లభించింది. పార్టీకి గత 15 ఏళ్లుగా నిస్వార్థంగా అందిస్తున్న సేవలను గుర్తించిన అధిష్ఠానం ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ గురువారం ప్రెస్‌నోట్ విడుదల చేసి నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పసుల శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని పసుల శివ పేర్కొన్నారు.

గిరిపురం అంగన్వాడి కేంద్రం-2లో
అల్పాహారం ప్రారంభం



డోర్నకల్/మరిపెడ (సింగిడి): మరిపెడ మండలంలోని గిరిపురం అంగన్వాడి కేంద్రం-2లో ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు ప్రారంభించారు. ఇందులో భాగంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఉప్మా, కిచిడి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజిత, అంగన్వాడి టీచర్లు పట్ల రాధ, నక్క ఉమా, ఆశా వర్కర్ కవిత, సిబ్బంది ఉమా, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా పోషకాహార సేవలను సమర్థవంతంగా అందించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు.

పాక్‌ను చిత్తు చేసిన భారత్..
ఆసియా క్రీడల్లో స్వర్ణం నిలబెట్టుకున్న భారత్.... 20 బంతుల్లోనే అభిషేక శర్మ అర్ధశతకం



స్పోర్ట్స్ డెస్క్, (సింగిడి): యా క్రీడల క్రికెట్‌లో భారత జట్టు మరోసారి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో 19 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో అభిషేక శర్మ (61), తిలక వర్మ (51 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 211 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో పాక 192/6 స్కోరుకే పరిమితమైంది.

హసన్ నవాజ్ (96 పరుగులు) ఒంటరి పోరాటం చేసినా.. పాకన్ను గెలిపించలేకపోయాడు. హసన్ నవాజ్ చివరి బంతికి అవుటయ్యాడు.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు అభిషేక శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. పాక బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 20 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. దీంతో పాకష్టట టీ20ల్లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో 2025లో దుబారులో 24 బంతుల్లో సాధించిన తన రికార్డునే అధిగమించాడు. అభిషేక 28 బంతుల్లో 61 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. ఆ తర్వాత తిలక వర్మ తనదైన శైలిలో చెలరేగాడు. కేవలం 21 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. శివమ్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 62 పరుగులు జోడించాడు. దీంతో భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకక్టు హసన్ నవాజ్ అండగా నిలిచాడు. భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ 51 బంతుల్లోనే 96 పరుగులు చేశాడు. సైమ్ అయూబ్ (29) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. భారత స్పిన్నర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసి పాక పరుగుల వేగానికి అడ్డుకట్ట వేశారు. చివర్లో శివమ్ దూబే కూడా రెండు వికెట్లు పడగొట్టడంతో పాక 20 ఓవర్లలో లక్ష్యానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో భారత్ స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. ఆసియా క్రీడల క్రికెట్లో మహిళల స్వర్ణం కూడా భారత్ ఖాతాలో చేరడం తెలిసిందే. ఇప్పుడు పురుషుల టీమ్ కూడా ఫైనల్లో గెలవడంతో క్రికెట్లో భారత్ గోల్డెన్ డబుల్ సాధించినట్టయింది.

రెజ్లింగ్‌లో భారత్‌కు పసిడి
వరల్డ్ ఛాంపియన్‌ను ఓడించిన అమన్



రత రెజ్లర్ అమన్ సెహ్రావత్ ఆసియా క్రీడల్లో పసిడి పతకం సాధించాడు. శనివారం జరిగిన 57 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ ఈవెంట్‌లో అతడు నార్త్ కొరియా రెజ్లర్, వరల్డ్ ఛాంపియన్ హన్ చాంగ్ సంగ్‌ను 11-7 తేడాతో ఓడించి స్వర్ణం పట్టేశాడు. కాగా, అతడు 2023 హంగ్జౌ ఆసియా క్రీడల్లో ఇదే విభాగంలో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. ఇక 2024 పారిస్ ఒలింపిక్స్‌లోనూ అమన్ కాంస్యం నెగ్గాడు. అలాగే ఈ విజయంతో అమన్ అరుదైన ఘనత సాధించాడు. ఆసియా క్రీడల 57 కేజీల ఫ్రీ స్టైల్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం నెగ్గిన భారత తొలి రెజ్లర్‌గా రికార్డులకెక్కాడు. గతంలో ఏ అథ్లెట్ కూడా ఈ విభాగంలో భారత్‌కు పసిడి పతకం రాలేదు. మరోవైపు రెజ్లింగ్‌లోనే బ్రాంజ్ మెడల్ వచ్చే అవకాశం త్రుటిలో చేజారింది. ఇవాళ కాంస్య పతక పోరులో బరిలోకి దిగిన భారత రెజ్లర్ సాగర్ జగ్లాన్ ఓడిపోయాడు. 73 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో సాగర్ కజకిస్థాన్‌కు చెందిన రెజ్లర్ నుర్కోజా కైపోనవ్‌ను ధ కొట్టాడు. ఈ పోరులో 30 సెకన్లలోనే సాగర్ కిందపడిపోయి పరాజయం పాలయ్యాడు.

బెయిల్ కోసం అప్పులు..
వాటిని తీర్చేందుకు చోరీల బాట





భారీ దొంగతనం కేసును ఛేదించిన బాన్సువాడ పట్టణ పోలీసులు.

తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారు,వెండి ఆభరణాలు,నగదు చోరీ.

సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు.

కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర.

కామారెడ్డి రూరల్,(సింగిడి): 27.09.2026న బాన్సువాడ పట్టణం లోని గౌలిగూడ కాలనీకి చెందిన ఫిర్యాదు దారు చింతల భాస్కర్ తన భార్యతో కలిసి మధ్యాహ్నం సుమారు 02:30 గంటలకు ఇంటికి తాళం వేసి తన కిరాణా దుకాణానికి వెళ్లారు. అదే రోజు సాయంత్రం సుమారు 6:30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంటిలోని పై అంతస్తులో ఉన్న బెడ్‌రూమ్‌లోని లాకర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తెరిచి,అందులో ఉన్న బంగారు ఆభరణాలు,వెండి ఆభరణాలు,నగదు మరియు ఇన్వర్టర్‌ను దొంగిలించినట్లు గుర్తించారు. ఈ మేరకు ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, బాన్సువాడ ఎస్ఐ శిరీష మరియు సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీ మరియు ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా అనుమానితుల కదలికలను గుర్తించి వారిని పట్టుకునేందుకు నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 02.10.2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బొగ్గుగుడి సె చౌరస్తా సమీపంలో వెళుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో వారు గౌలిగూడ కాలనీలో జరిగిన ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడించారు. దొంగిలించిన బంగారు,వెండి ఆభరణాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బాధితుడి ఇంటి పక్కనే నివాసం.. పథకం ప్రకారం చోరీ: ఈ కేసులో నిందితులైనూ 1 దండుగుల మైసయ్యనూ 2 దండుగుల ఎల్లయ్య ఇద్దరూ బంధువు లు.నూ 1 మైసయ్య బాధితుడి ఇంటి పక్కనే నివాసం ఉండటంతో బాధితుల ఇంటి పరిస్థితులు,వారి రాకపోకలను కొంతకా లంగా గమనిస్తూ ఉండేవాడు. ఇదే క్రమంలో ఇద్దరూ కలిసి వైన్స్ కు వెళ్ళి మద్యం తాగిన అనంతరం, ఈ సంవత్సరం జూన్,జూలై నెలల్లోనూ 1 మైసయ్య (06) దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లిన సమయంలో బెయిల్ కోసం అతని భార్య అప్పులు చేసిన విషయా న్ని చర్చించుక ున్నారు. ఆ అప్పులను తీర్చేం దుకు డబ్బులు అవసరం కావడంతో ఎలా గైనా దొంగతనం చేయాలని నిర్ణయించు కున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అదే సమయంలో నూ 1 మైసయ్య బాధితుడి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనిం చాడు. ఇదే సరైన సమయమని భావించిన నిందితులిద్దరూ ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి,బంగారు,వెండి ఆభరణాలను మరియు నగదు దొంగిలించి అక్కడి నుంచి సైకిల్ మోటార్ పై పరారయ్యారు.అరెస్ట్ చేయబడిన నిందితుల వివరాలు:నూ 1. దండుగుల మైసయ్య అలియాస్ మణికంఠ, తండ్రి: మైసయ్య, వయస్సు: 25 సంవత్సరాలు, బాన్సువాడ. (నిందితుడిపై గతంలో 6 ఇంటి దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. ఇందులో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 దొంగతనం కేసులు,గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 దొంగతనం కేసులు ఉన్నాయి. నూ 2. దండుగుల ఎల్లయ్య అలియాస్ రాజు,తండ్రి: భీమయ్య, వయస్సు: 20 సంవత్సరాలు, బాన్సువాడ. స్వాధీనం చేసుకున్న సొత్తు: 1. 31. 2 తులాల బంగారు ఆభర ణాలు. 2. మూడు కిలోల వెండి ఆభరణాలు, 3. రూ. 9,700/- నగదు, 4 .నేరంలో ఉపయోగించిన హీరో హెచ్ఎఫ్ డీలక్స్, మోటార్ సైకిల్, 2 మొబైల్ ఫోన్. నిందితుల ను అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు బిచ్కుంద కోర్టు నందు హాజరుపరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి,బాన్సువాడ టౌన్ ఎస్. హెచ్. ఓ టి. శ్రీధర్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్,బాన్సువాడ ఎస్ఐ శిరీష,క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్, కానిస్టేబుళ్లు పృథ్వీకుమార్,పాండురంగ, సుదర్శన్ రావు,రజిత మరియు సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మైసయ్య, కానిస్టేబుల్లు జె. రవి,శ్రీనివాస్,స్వామి చేసిన కృషిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.

ఘనంగా ఏఎంఆర్ ఆవిర్భావ వేడుకలు
- భద్రతకు ప్రాధాన్యమిస్తూ విధులు నిర్వహించాలి: ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి



మల్హర్, (సింగిడి): ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ 34వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1లో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తొలుత సాయిబాబా విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపు కున్నారు. ఈ సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు కంపెనీ టీషర్ట్‌లను పంపిణీ చేశారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చాలని సూచించారు. ఉద్యోగుల భద్రతకు సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె. ఎస్. ఎన్. మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, జీఎం మెకానికల్ విశ్వ ప్రసాద్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు తదితరులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.




ఉపాధి హామీకి పూర్వ వైభవం తేవాలి
వి.బి.జి రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి
పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి..
రోజుకు రూ.800 వేతనం ఇవ్వాలి



భీమదేవరపల్లి, (సింగిడి): మహాత్మాగాంధీ జయంతి రోజునే గ్రామీణ కూలీల సమస్యలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి కూలీలకు పని, సరైన వేతనం, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పిం చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భీమదేవరపల్లి మండల కమిటీ డిమాండ్ చేసింది. మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వి. బి. జి. రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, రోజువారీ వేతనాన్ని రూ. 800కు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే 125 రోజుల పని పరిమితిని తొలగించి ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, భూమిలేని నిరుపేద కుటుంబాలకు కూడా 200 రోజుల ఉపాధి కల్పించాలని కోరారు. కొత్తగా అర్హులైన వారికి జాబ్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఉపాధి పనుల్లో రెండు ఫూటలా ఫొటోలు తీసే విధానాన్ని తొలగించాలని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని, పాత పద్ధతిలోని మేట్లు, సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చే విధానాన్ని మార్చి కేంద్ర ప్రభుత్వమే మొత్తం నిధులు భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భీమదేవరపల్లి మండల కార్యదర్శి అజ్మీర బిక్షపతి, సంపత్, సురేష్, ఉప్పలయ్య, మల్లేశం, నందం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి



కామారెడ్డి రూరల్, (సింగిడి): జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురా వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీగంజ్లో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. దశాబ్దాలుగా పోరాటం. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. రజనీకాంత్, టి. రాజేష్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం దశాబ్దాలుగా పోరాటం సాగుతోం దన్నారు. సమస్యల పరిష్కారానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలన్నా రు. మీడియా రంగంలో పనిచేస్తున్న విలేకరుల రక్షణకు ప్రత్యేక చట్టాలు లేకపోవడం విచారక రమన్నారు. దే శవ్యా ప్తంగా జర్నలిస్టులపై దాడులు,బెదిరిం పులు, అక్రమ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భద్రత కోసం ప్రత్యేక జాతీయ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను పునరుద్ధరించాల ని,ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ప్రతినిధులకు నూతన వెజ్బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని,ఉచిత,నాణ్యమైన వైద్యం కోసం క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

4న అంబేద్కర్ యువజన సంఘం గోల్డెన్ జూబ్లీ సన్నాహక సమావేశం



వరంగల్ (సింగిడి): అంబేద్కర్ యువజన సంఘం ప్రారంభించి 50 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఈనెల నాలుగో తారీఖున హనుమకొండ పబ్లిక్ గార్డెన్లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో సన్నాహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుపాక ఎల్లయ్య మాట్లాడుతూ 1976లో ఏర్పడిన ఈ సంఘం 2026 వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుటకు సన్నాక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం నాయకులు గ్రామస్థాయిలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు చేసే నాయకులు అంబేద్కర్ వాదులు అంబేద్కర్ అభిమానులు మహిళలు కార్మికులు విద్యార్థులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలుట్ల రవీందర్, బూజు కొండ్ల శ్రీనివాస్,మంత్రి చాణక్య, ప్రతాప్, పెండ్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిషన్లకు కొత్త నాయకత్వం

ఏకగ్రీవంగా నూతన కమిటీ..
అధ్యక్షుడిగా నల్ల చంద్రం..
ప్రధాన కార్యదర్శిగా తాండ్ర సుమన్



సుల్తానాబాద్, అక్టోబరు 3 (సింగిడి): సుల్తానాబాద్ రూరల్ హౌస్ వైరింగ్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల చంద్రం (చందు), ప్రధాన కార్యదర్శిగా తాండ్ర సుమన్, కోశాధికారిగా కైలూజు నాగరాజుఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కడారి ఓదెలు, కార్యదర్శులుగా అమ్ముల శ్రీధర్, ఎండి గౌస్, కార్యవర్గ సభ్యులుగా ఆరేపల్లి చిరంజీవి, నిట్టూరి రాజయ్య, పల్లెర్ల అజయ్, ఏన్నం రాకేష్, బండారి ఓం ప్రకాష్, కంకణాల విజయ్, బుర్ర చిరంజీవి, దాడి శ్రీనివాస్, మంద అశోక్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిత్యావ సర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో నూతన భవనాల విద్యుత్ వైరింగ్ పనులకు సవరించిన రేట్ల ప్రకారం చార్జీలు నిర్ణయించి అమలు చేయా లని ఏకగ్రీవంగా తీర్మానించి నట్లు తెలిపారు. సంఘ సభ్యుల సాధకబాధకా లను చర్చించేందు కు ప్రతి నెల మొదటి శనివారం సమావేశం నిర్వ హించా లని నిర్ణయించారు. అలాగే ప్రతి నూతన భవన యజమానితో ముందస్తు గా ఒప్పంద పత్రం రాయించుకొని, నిర్ణయించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని సభ్యులకు సూచిం చారు. ఎలక్ట్రిషన్ల ఐక్యత, సంక్షేమం, వృత్తిపర మైన క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఎంబీఏ చదివినా.. మట్టి బాట వీడని మహేందర్

సేంద్రియ సాగుతో ఆదర్శ రైతుగా నిలుస్తున్న కట్టకిందిపల్లె యువకుడు





సుల్తానాబాద్, అక్టోబర్ 3 (సింగిడి): ఉన్నత విద్య చదివినా వ్యవసాయాన్ని చిన్నచూ పు చూడకుండా.. మట్టిని నమ్ముకుని సేంద్రియ సాగుతో ఆదాయాన్ని ఆర్జిస్తూ పలువురికి ఆ దర్శంగా నిలుస్తున్నారు పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం కట్టకిందిపల్లెకు చెందిన కాసర్ల మహేందర్. ఎంబీఏ చదివిన ఆయనకు సేంద్రియ పంటల సాగుపై ఉన్న మక్కువ వ్యవసా యంలో కొత్త మార్గాన్ని చూపిస్తోంది. మహేందర్ తండ్రి 2004లో మృతి చెందడంతో కుటుంబ బాధ్యతలు ఆయ నపై పడ్డాయి. చెల్లెలి బాధ్యతను కూడా తీసుకుని ముందుకు సాగిన ఆయనకు ఐదు ఎకరాల భూ మి ఉన్నప్పటికీ సాగునీటి సమస్య తీవ్రంగా ఎదు రైంది. బావి తవ్వేందుకు లక్షల రూపాయలు ఖ ర్చు చేసినా ఆశించిన ఫలితం దక్కలేదు. దీంతో సాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. లక్షలు పెట్టి బావి తవ్విన ఫలితం లేకపోవడంతో ఆయిల్‌ఫామ్ చెట్ల పెంపకం లాభదాయకంగా ఉంటుందని భావించి మూడు ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ చెట్లను నాటారు. వాటి మధ్యలో అంతర పంటలుగా వంకాయ, టమాటా, బెండ కాయ, కంది తదితర పంటలను సాగు చేస్తు న్నారు. ఒకే భూమిలో విభిన్న పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయాన్ని పొందే దిశగా అడుగులు వేస్తున్నారు. ఐదు ఎకరాల్లో రెండు ఎకరాల్లో వరి సాగు చేస్తూ.. మిగిలిన మూడు ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ చెట్లతో పాటు కూరగాయలు, పప్పు పంటలను సాగు చేస్తున్నారు. ము ఖ్యంగా బెండకాయ, వంకాయ, టమాటా, కంది వంటిపంటల ను సేంద్రియపద్ధతిలోపండిస్తున్నారు. జీవామృతాన్ని వినియో గిస్తూ సేంద్రియ సాగు చేపట్టడం ద్వారా పెట్టుబడిని నియంత్రిస్తూ నాణ్యమైన దిగుబడిని పొందుతున్నట్లు మహేంద ర్ తెలిపారు. బెండ సాగు ద్వారా నెలకు సుమారు రూ. 10 వేల వరకు లాభం వస్తోందని ఆయన పేర్కొన్నారు. టమాటా, వంకాయ పంటల ద్వారా కూడా అదనపు ఆదాయం లభిస్తోందన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవామృతం వంటి సేంద్రియ పద్ధతులను పాటిం చడం వల్ల భూమి సారాన్ని కాపాడటంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందు కు దోహ దపడుతుందని మహేందర్ పేర్కొన్నా రు. ఎంబీఏ వంటి ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ ఉద్యోగం వైపు కాకుండా వ్యవసాయాన్ని జీవనాధారంగా ఎంచుకున్న మహేందర్.. నీటి సమస్యలు, పెట్టుబడి ఇబ్బందులను అధిగ మిస్తూ వినూత్న పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. ఆయిల్‌ఫామ్ చెట్లతో పాటు అంతర పంటలు, సేంద్రియ సాగు విధానాలను కలిపి ముందుకు సాగుతున్న ఆయన.. యువత వ్యవసాయాన్ని కొత్త దృక్పథంతో చూడాలనే సందేశాన్ని ఇస్తున్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 03 (సింగిడి): గోదావరి పుష్కరాల పనులన్నీ గడువులోగా రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ శైలజా రామయ్యర్ కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సాయంత్రం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి హైదరాబాదు నుంచి పలు జిల్లాల కలెక్టర్లతో పుష్కరాల పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కరాల పనులను కలెక్టర్లు, నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పుష్కరాలకు అవసరమైన భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పుష్కరాల పనులపై పలు కీలక సూచనలు చేశారు. పనులు పూర్తి చేయడానికి గడువు నిర్ణయించుకొని, ఆ గడువులోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పుష్కరాల పనులను సమన్వయంతో చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనులకు ఇసుక కొరత తలెత్తకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరతో పాటు, జిల్లాలో పుష్కరాలు జరిగే అన్ని ప్రాంతాల్లో పకడ్బందీగా పనులు చేపడుతున్నట్లు వివరించారు. సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో పనులు గడువులోగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. పుష్కరాల పనులు నాణ్యవంతంగా చేపడతామని తెలిపారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ఈ వీసీలో నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల లు సుభాష్, అనిల్, సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువ కార్మికులంతా.. ఏఐటీయూసీ బాట



మంచిర్యాల, అక్టోబరు 3 (సింగిడి): కార్మికుల హక్కుల కోసం చేపట్టిన ఉద్యమాలు, సాధించిన అగ్రిమెంట్లు, వాటి అమలుకు చేస్తున్న పోరాటాలే తమపై నమ్మకానికి కారణమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. ఆర్‌కే-5 పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో పెద్ద సంఖ్యలో యువ కార్మికులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కేసమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా తదితరులు నూతనంగా చేరిన కార్మికులకు కండువాలు కప్పి స్వాగతం పలికారు.

హక్కులు.. అగ్రిమెంట్లు.. అమలు

కార్మికుల హక్కులు మాటలతో కాకుండా పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని అన్నారు. గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 'సేవ్ సింగరేణి జాతా', హెడ్ ఆఫీస్ ముట్టడి, సమ్మె నోటీసు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆందోళనల అనంతరం ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చల ద్వారా 24 ప్రధాన డిమాండ్లపై అగ్రిమెంట్లు సాధించామని పేర్కొన్నారు. "అగ్రిమెంట్లు చేయించడమే కాదు.. అమలు చేయించడమూ మా బాధ్యతే" అని స్పష్టం చేశారు. యాజమాన్యం ఇచ్చిన హామీలు, కుదిరిన ఒప్పందాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని తెలిపారు. సాధించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు ప్రతి అగ్రిమెంట్‌ను అమలు చేసే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని చెప్పారు.

యువతే భవిష్యత్తు

సింగరేణి భవిష్యత్తు యువ కార్మికులపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. యువతకు సంఘంలో ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు బాధ్యతలు, నాయకత్వ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఒకేసారి 104 మంది యువ కార్మికులు చేరడం కార్మిక సంఘంపై యువతలో ఉన్న స్పందనకు నిదర్శనమన్నారు.

కొత్త గనులపైనే ఉపాధి ఆశలు

సింగరేణిని బలోపేతం చేయడానికి కొత్త గనుల ఏర్పాటు అవసరమని నాయకులు పేర్కొన్నారు. బొగ్గు వేలం ప్రక్రియలో సింగరేణి యాజమాన్యం మరింత చురుగ్గా పాల్గొని కొత్త గనులను దక్కించుకోవాలని కోరారు. కొత్త గనులు ప్రారంభమైతే యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు సంస్థ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. ఆర్‌కే-5లో 104 మంది యువ కార్మికులను చేరారని ప్రతి గనిలో యువ కార్మికులను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలను బలోపేతం చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ వైస్ ప్రెసిడెంట్ అడ్డు శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అప్రోజ్ ఖాన్, మీడియా అధికార ప్రతినిధి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మాదగొని మల్లేష్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్‌రావు, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు ముందే ముకుతాడు

డీసీపీ భాస్కర్



మంచిర్యాల, అక్టోబరు 3 (సింగిడి): నేరాలకు ముందే ముకుతాడు వేసి అనుమానాస్పద కదలికలను పసిగట్టి నేరగాళ్లకు తప్పించుకునే అవకాశం ఇవ్వకూడదని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలో పోలీసులు నాకాబంది చేపట్టారు. తనిఖీల్లో ప్రధాన వాణిజ్య ప్రాంతాలు, మార్కెట్లు, లాడ్జీలు, బ్యాంకులు, బంగారు దుకాణాలు, రహదారులపై ప్రత్యేక దృష్టి సారించారు.

బ్యాంకులు.. బంగారు దుకాణాలపై నిఘా

నగదు లావాదేవీలు అధికంగా జరిగే బ్యాంకులు, బంగారు దుకాణాలు నేరగాళ్లకు లక్ష్యంగా మారే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. చోరీలు, దోపిడీలు, బర్గలరీలను ముందుగానే అడ్డుకునేందుకు ఆయా ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పరిశీలించారు. బ్యాంకులకు వచ్చే ఖాతాదారుల దృష్టిని మళ్లించి నగదు, విలువైన వస్తువులను అపహరించే ముఠాలపై కూడా ప్రత్యేక నిఘా పెట్టారు.

నంబర్ ప్లేట్ ఉంటేనే రోడ్డెక్కాలి

నంబర్ ప్లేట్ లేని వాహనాలు.. ఉన్నా స్పష్టంగా కనిపించని విధంగా ఏర్పాటు చేసిన వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. నంబర్ ప్లేట్‌ను వంచడం, మార్చడం లేదా ఉద్దేశపూర్వకంగా కనిపించకుండా చేయడం వంటి ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తామని డీసీపీ స్పష్టం చేశారు. నేరాల్లో వాహనాల వినియోగం, అనంతరం వాటి గుర్తింపులో ఎదురయ్యే ఇబ్బందుల నేపథ్యంలో ఈ తనిఖీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

సరిహద్దుల్లో మరింత అప్రమత్తత

మంచిర్యాల మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉండటంతో నేరాలకు పాల్పడిన వ్యక్తులు ఇతర ప్రాంతాలకు పారిపోయే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచుతున్నారు. ప్రధాన రహదారులు, కీలక మార్గాల్లో ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సహకారంతో తనిఖీలు చేపడుతున్నారు.

పత్రాలు లేకుంటే ఇబ్బందులే

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు, చెల్లుబాటు అయ్యే బీమా పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనానికి సరైన నంబర్ ప్లేట్, అవసరమైన పత్రాలు ఉంటే తనిఖీల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని డీసీపీ పేర్కొన్నారు.

24 గంటలూ నిఘా

నేర నియంత్రణలో భాగంగా పోలీసులు 24 గంటలూ అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. ముఖ్యమైన ప్రాంతాలు, రహదారులు, సరిహద్దుల్లో నాకాబంది, వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు పోలీసుల సన్నద్ధతను పెంచడంతో పాటు, ప్రజల్లో నిబంధనలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకర బ్యాంకు ప్రస్థానానికి ఏడాది.. విజయానికి ఘనోత్సవం

అంతటి సంతోష్ ఆధ్వర్యంలో తొలి వార్షికోత్సవ వేడుకలు
కేక్ కట్ చేసి సంబరాలు
సొసైటీ అభివృద్ధికి ప్రముఖుల అభినందనలు.. ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బంది





సుల్తానాబాద్, అక్టోబరు 3 (సింగిడి): సుల్తానాబాద్ మండలకేంద్రంలోని జవహర్‌నగర్‌లో ఏర్పాటైన శ్రీ కర మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ తొలి వార్షికోత్సవ వేడుకలు శని వారం ఘనంగా నిర్వహించారు. ప్రారంభించిన తొలి ఏడాది లోనే వినియోగ దారుల విశ్వాసాన్ని చూరగొంటూ ముందుకు సాగుతున్నశ్రీకర సొసైటీ వార్షికోత్సవాన్ని సిబ్బంది, ప్రముఖుల సమక్షంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సొసైటీ మే నేజర్ అంతటి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించి నఈవేడు కల్లోకేక్‌కట్ చేసిఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్ర స్థానాన్ని, తొలి ఏడాదిలో సాధించిన పురోగతిని పలువురుఅభినందించారు భవిష్యత్‌లో మరింత విస్తరించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. శ్రీకర సొసైటీ ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మేనేజర్ అంతటి సంతోష్ చేస్తున్న కృషిని పలువురు అభినందిం చారు. సిబ్బంది సమన్వయం, ఖాతా దారుల పట్ల సేవా భావంతో సంస్థను ముందుకు నడిపిస్తున్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఐలరమేష్, వేగోళం శంకర్, కుమార్ కిషోర్, పెగడ పరుశరాము లు, రాజు, మ ల్లేశం తదితర ప్రముఖులతో పాటు సొసై టీ సి బ్బంది మానస, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు.

భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలి





కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 03 (సింగిడి): శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, భూముల రీ సర్వే పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సదాబైనామా, దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. సర్వే బృందం మొత్తం తప్పని సరిగా క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. సమావేశంలో ఇన్ చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

బీ ఆర్ ఎస్ బీసీ సెల్ మీటింగ్‌లో హైడ్రామా..
మాజీ ఎమ్మెల్యే ఎదుటే కొట్టుకున్న శ్రేణులు

సమాచారం ఇవ్వలేదంటూ దాసరి మనోహర్‌రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న అసంతృప్త నేతలు
ఆర్ ఆర్ గార్డెన్స్‌లో రణరంగం.. ఇరువర్గాల మధ్య ఘర్షణ, పలువురికి గాయాలు



పెద్దపల్లి, అక్టోబర్ 03 (సింగిడి): పెద్దపల్లి రాజకీయాల్లో బీ ఆర్ ఎస్ అంతర్గత కుమ్ములాటలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బీసీ సెల్ సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు, కొట్లాటకు వేదికైంది. ముఖ్య నేతల సమక్షంలోనే కార్యకర్తలు బాహాబాహీకి దిగడంతో గులాబీ పార్టీ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా మారింది.

సమావేశంలో నినాదాల కలకలం

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వేదికపై ప్రసంగిస్తున్న సమయంలో కొందరు బీ ఆర్ ఎస్ నాయకులు ఒక్కసారిగా అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా సమావేశం ఎలా నిర్వహిస్తారని వారు నిలదీశారు. ఈ విషయమై ఇరువర్గాల మధ్య వాగ్వాదం ప్రారంభమై, క్షణాల్లోనే వాతావరణం వేడెక్కింది.

ముఖ్య నాయకుల ముందే దాడులు.. గాయాలు

శాంతింపజేయాల్సిన పెద్దలే చూస్తుండగా పరిస్థితి పూర్తిగా అదుపుతప్పింది. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి, పరస్పర దాడులకు దిగడంతో సమావేశ ప్రాంగణం రణరంగాన్ని తలపించింది. ఈ ఘర్షణలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అప్రమత్తమైన కొందరు నాయకులు వెంటనే స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల ఎంట్రీ.. అదుపులోకి పరిస్థితి

ఈ హఠాత్పరిణామాలపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఆరఆర్ గార్డెన్స్‌కు చేరుకున్నారు. గుంపును చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా ప్రాంగణం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బహిర్గతమైన గులాబీ పార్టీ అంతర్గత విభేదాలు

పార్టీ సమావేశ వేదికపైనే నాయకులు, కార్యకర్తలు పరస్పరం దాడికి పాల్పడటం పెద్దపల్లి జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. సమన్వయ లోపం, ఆధిపత్య పోరు, అంతర్గత విభేదాల కారణంగా తలెత్తిన ఈ వివాదాలు బీ ఆర్ ఎస్ నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారనుంది.

అక్రమంగా నిల్వ ఉంచిన 20 టేకు దుంగలు స్వాధీనం



మల్లాపూర్ , అక్టోబర్ 03 (సింగిడి): మల్లాపూర్ మండలంలోని కొత్త ధంరాజ్‌పల్లి గ్రామ పరిధిలో అక్రమంగా టేకు కలప దుంగలను నిల్వ ఉంచినట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో అటవీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. శనివారం మల్లాపూర్ సెక్షన్ అధికారి బి. గంగారం సమక్షంలో చేపట్టిన తనిఖీల్లో మొత్తం 20 టేకు కలప దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ. 35,000గా అధికారులు అంచనా వేశారు. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి, వారిపై అటవీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అటవీ సంపదను పరిరక్షించడంలో భాగంగా అక్రమంగా టేకు కలపను నరికివేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం, స్మగ్లింగ్‌కు పాల్పడడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. అటవీ నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేసి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

రోడ్డు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
సర్పంచి అనుమతితో అక్రమ రవాణా





ధర్మారం, అక్టోబర్ 3 (సింగిడి): మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కనున్న పుట్టమన్ను బోరుకు జెసిబి తో మట్టిని తవ్వి టిప్పర్ల లలో నింపుతూ అక్రమంగా మట్టిని తరలించారు. రోడ్డు పనులను ఆసరాగా చేసుకుని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కాంట్రాక్టర్ అక్రమంగా టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు. ప్రస్తుతం నర్సింగాపూర్ నుండి కీచులాటపల్లి వరకు రహదారి పనుల నిమిత్తం రహదారికి ఇరువైపులా అక్రమంగా మట్టి తరలిస్తూ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇట్టి వ్యవహారాన్ని సంఘటన స్థలానికి వెళ్లిన గ్రామస్తులకు ఇదేంటని ప్రశ్నిస్తే సర్పంచి అనుమతితో మట్టిని తీస్తున్నామని, అన్నారని నరసింగపూర్ గ్రామ ప్రజలు ఆరోపించారు. వెంటనే సంఘటనపై అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని కోరారు.

డిజిటల్ లెర్నింగ్‌పై గణిత ఉపాధ్యాయులకు
రెండు రోజుల శిక్షణ శిబిరం



కాగజ్‌నగర్, అక్టోబర్ 03 (సింగిడి): కాగ జ్‌నగర్‌లోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో 6 నుండి 10 తరగతుల గణిత ఉపాధ్యాయులకు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పాఠ్యాంశంపై రెండు రోజుల డివిజనల్ స్థాయి సామర్థ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాగజ్‌నగర్ ఎంఈఓ వాసాల ప్రభాకర్ కోర్సు ఇన్‌చార్జిగా వ్యవహరిం చారు. ముఖ్య అతిథులుగా అబిద్ అలీ (ప్లానింగ్ కోఆర్డినేటర్), కటకం మధుకర్ (జిల్లా సైన్స్ అధికారి), కొయ్యాడ శ్రీనివాస్ (చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్) మరి యు పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ విన్సాట్లోరీ హాజర య్యారు. కాసం సంతోష్, బైరాం శ్యామ్ సుందర్, వింకరే ప్రశాంత్, గాడే ఉమారాణిలు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవ హరించి డిజిటల్ బోధనా పద్ధతులపై ప్రయోగిక శిక్షణ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణితా న్ని విద్యార్థులకు ఆసక్తికరంగా, సులభంగా బోధించా లని ఎంఈఓ తెలిపారు. ఈ శిక్షణ ఉపాధ్యాయుల బోధ నా సామర్థ్యాలను పెంచి, మంచి అభ్యసన ఫలితాలకు తోడ్పడుతుందని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో మొత్తం 65 మంది గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శానిటరీ నుండి పండ్లమ్మేటోళ్లదాకా..

- దేవుడు మినహా అందరినీ బాదుడే..!
- కార్మికులను వదల్లే..కాంట్రాక్టర్లనూ విడువలే.
- స్థాయిని బట్టి వసూళ్లు.
- సాటి సభ్యుల్లోనూ బాధితులు.
- కోల్ సిటీ 'కలం'కితుడి అసాంఘిక పర్వం.
- అసమ్మతి ఉంటుందా..?
- కూల్‌గ్లాస్‌తో కూల్ అవుతుందా..?

దోపిడి దొంగలు ఖంగుతినేలా,బిచ్చగాడు సైతం సిగ్గుపడేలా ఉన్నవి ఆ 'కలం' ముసుగుదారుని చర్యలు.బ్లాక్మెయిల్, బెదిరింపుల్లో డాక్టరేట్‌ను మించి ప్రతిభ కనబడుతోంది. ఒక్కో బాధితుని ఆవేదన వింటుంటే బందిపోట్లు సైతం ఇతని కన్నా ఎంతో బెటర్ అనే భావన కలుగుతోంది.డ్రైనేజీ శుభ్రం చేసే పారిశుధ్య కార్మికుని నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు,సామాన్యుని నుండి ప్రజాప్రతినిధి వరకు ఏదో ఓ రకంగా అందరూ ఇతని బాధితులేనట. ఒకే ఒక్క కథనంతో వెలుగులోకొస్తున్న ఇతని అనేక ఆగడాలు. విలేకరి ముసుగులో సాగించిన అడ్డదారి వ్యవహారాలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. మొత్తంగా అక్కడి ప్రజల అమాయకత్వం,నేతల మంచితనం అతన్ని అత్యంత అసాంఘిక శక్తిగా మార్చాయి. ప్రస్తుత పరిస్థితుల రీత్యా పోలీసు,ఐటీ తదితర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలన్నీ ఇతనిపై ఫోకస్ చేయాల్సిన అవసరం అనివార్యంగా మారింది.

– కరీంనగర్ బ్యూరో,అక్టోబర్3 (సింగిడి)

క్లబ్బు పేరుతో గబ్బు పనులు – 2



బాధిత జనం సింగిడికి మొర.

'క్లబ్బు పేరుతో గబ్బు పనులు' అనే శీర్షికన సింగిడి దినపత్రికలో రెండు రోజుల క్రితం ప్రచురితమైన ప్రత్యేక కథనం ఆ జిల్లాలోనే సంచలనాన్ని సృష్టించింది. ప్రెస్ క్లబ్ బాస్ నంటూ ప్రస్తుతం, ఓ విలేకరిగా దానికి ముందు సదరు గలీజు కీర్తికారునిచే వేదించబడ్డ బాధితులంతా సింగిడిని ఆశ్రయిస్తున్నారు. తమను బెదిరించి డబ్బులు వసూలు చేసిన తీరును క్యాటగిరీ వారిగా మొరపెట్టుకుంటున్నారు. వీరిలో ప్రముఖంగా మున్సిపాలిటీ సంబంధీకులే ఉండటం గమనార్హం.

ప్రెస్ మీట్ కు వచ్చినోళ్ల దగ్గరా గబ్బు బుద్ధే.

స్థానికంగా పండ్ల వ్యాపారం చేసుకుని బ్రతికే రెండు వర్గాల మధ్య గొడవలు తలెత్తాయి. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం ఇందులోని ఓ వర్గం సమస్య పరిష్కారం అవుతుందేమోనని సదరు ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. దాని అనంతరం సదరు క్లబ్బు బాస్ ఓ వర్గం తరపున చేరి మరో వర్గాన్ని భయపెట్టి ప్రతిఫలంగా పెద్దమొత్తంలో డబ్బులు దండున్నట్లు తెలిసింది.

అనుచరులతో గస్తీ..పైసలకోసం కుస్తీ.

ఇంటి పర్మిషన్ల విషయానికొస్తే ఇతగాడు ఓ ఇద్దరు అనుచరులను దీనికి ఎంగేజ్ చేస్తాడట. వారు పగటిపూట ఊరంతా తిరిగి ఎక్కడ ఎవరెవరు కొత్త నిర్మాణాలు, మరమ్మత్తు పనులు చేస్తున్నారనే సమాచారం సదరు 'కలం'కితునికి చేరవేస్తారు. అతను మున్సిపాలిటీలోని సంబంధిత సిబ్బందిని అక్కడకు పంపించి పనులు నిలిపివేయిస్తాడు. పైగా సమస్య పరిష్కారం కావాలంటే సదరు విలేకరిని కలవండని ఆ వచ్చిన వారు సలహా ఇస్తారు. ఇంకేముంది చేసేదేమి లేక అతన్ని కలిసి లక్షో రెండు లక్షలో ముట్టజెపుతారు. ఇదే పద్ధతిలో గత కొన్నేళ్లుగా అనేకమందినుండి లక్షలాది రూపాయలు అక్రమంగా ఆర్జించాడట.

ఆ దొంగనుండి కాపాడండి : సానిటరీ కార్మికులు.

ఇక అక్కడి మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల గోస అయితే ఆ భగవమనతునికే ముట్టాలన్నట్లుగా మారింది. సదరు విభాగానికి చెందిన కార్మికుడు ఎవరైనా అనుకోకుండా చనిపోతే సహజంగా ఆ ఉద్యోగం వారి కుటుంబంలోని వ్యక్తికే ఇస్తారు. ఇది జరగాలన్నా,కొత్తగా ఎవరైనా చేరాలన్నా సదరు ఈ గబ్బుబాస్ కు రూ లక్ష నుండి రెండు లక్షలు ముట్టజెప్పాల్సిందేనట. ఈ దుర్మార్గపు పద్ధతిని ఆ మున్సిపాలిటీ కి చెందిన ఆ శాఖ పెద్ద సారుతోపాటు ప్రజాప్రతినిధి సైతం శాసనంగా చేసారట.

బెల్టు షాపులోళ్లూ కప్పం కట్టాల్సిందే...

పై విధంగానే అదే ఇద్దరు వేగులు పగలూ రాత్రి గస్తీ తిరిగి బెల్టు షాపుల సమాచారం చేరవేసి ఆపై వారినుండి కప్పం వసూలు చేసి ఈ గజ దొంగ చేతిలో పెడతారు. అందులోంచి ఆ ఇద్దరికీ కొంత కూలీ ఇచ్చి మిగతాదంతా జేబులో వేసుకుంటాడట.

అసమ్మతిపై 'కూల్ ' గ్లాస్.

కాగా తనపై అసమ్మతి వేటు వేస్తే అధికార దర్పంతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోతానని గ్రహించిన ఆ గబ్బు బాస్ విందు, వినోదాలతో అందర్నీ 'కూల్" చేయడానికి ప్రయత్నిస్తున్నాడట. ఖచ్చితంగా అసమ్మతి పెడతాం అని చెప్పిన వారితో రెండు మూడు రోజులు ఆగండని బతిమిలాడుతూ, కాళ్ళబేరానికి వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో కొంతమందితో విందులు, వినోదాలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూ కూల్ గ్లాసులతో కూల్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడట. ఏది ఏమైనా క్లబ్బు బాస్ గబ్బు పనులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

– మరిన్ని కథనాల కోసం సింగిడి' చదువుతూనే ఉండండి.

సినిమా సింగిడి Cinma Singidi

ఆదివారం
4-10-2026



చీరకట్టులో హాట్ క్యూట్

విద్యార్హత
జననం: 29 ఆగస్టు
1989 (ముంబై, మహారాష్ట్ర)
చదువు: బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (బీడీఎస్) – ప్రవరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
నివాసం: ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్నారు
నటించిన ముఖ్యమైన సినిమాలు
ఆమె 2005లో 'ప్లీజ్ నాకు పెళ్లైంది' చిత్రంతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేశారు. ప్రేమ ఒక మైకం (2013)మిస్టర్ రాజేష్ (2013) వెయిటింగ్ ఫర్ యూ (2013)నాకైతే నచ్చింది (2015) టాప్ ర్యాంకర్స్ (2015) రైట్ రైట్ (2016)డేంజర్ (2017) ఇంజిమరప్ప (తమిళం)
ఇతర విశేషాలుసినిమాల్లోకి రాకముందు వృత్తిరీత్యా మోడల్‌గా అనేక బ్రాండ్‌లకు ప్రకటనలు చేశారు. నటనతో పాటు ఫిట్‌నెస్, డ్యాన్స్ మరియు మోడలింగ్ షూట్‌లను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటారు.

రాబోయే/ఇటీవలి ప్రాజెక్ట్‌లు
తమిళ్, తెలుగు సినిమాలు: సోనీ చరిష్ట ప్రధాన పాత్రలలో కొన్ని తమిళ మరియు తెలుగు క్రైమ్ థ్రిల్లర్, యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్‌లు చిత్రీకరణ దశలో ఉన్నాయి.
ఓటీటీ/వెబ్ సిరీస్‌లు: వెబ్ సిరీస్‌లు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో వస్తున్న డిజిటల్ కంటెంట్‌పై ఆమె దృష్టి సారిస్తూ, కొన్ని కొత్త ఓటీటీ ప్రాజెక్ట్‌లకు సంతకం చేసింది.

singidinews@gmail.com



బాక్సాఫీస్ టార్గెట్‌గా మాస్ కా దాస్ 'కల్ట్'..

టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్ సేన్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవాటెడ్ గ్లోబల్ స్లాషర్ ఫిలిమ్ 'కల్ట్' . భారతీయ చలనచిత్ర పరిశ్రమలో మొట్టమొదటి సారిగా వస్తున్న ఈ భారీ బడ్జెట్ స్లాషర్ సినిమాకు సంబంధించి మేకర్స్ అప్‌డేట్ అందించారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు పూర్తి కాగా, అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఇటీవల విడుదలైన 'కల్ట్' టీజర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఇటు ట్రేడ్ వర్గాల్లో, అటు ప్రేక్షకుల్లో ఈ చిత్రంపై భారీ బజ్ ఏర్పడింది. కేజీఎఫ్ లాంటి పాన్ ఇండియా చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బసూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆయన అందించే పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లనున్నాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది.

ఈ సినిమా షూటింగ్ తాజాగా విజయవంతంగా పూర్తయింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వేసిన భారీ సెట్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. దాదాపు 40 నుండి 50 రోజుల పాటు వందలాది మంది మోడల్స్, నటీనటులతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన కీలక సన్నివేశాలు భారతీయ చలనచిత్ర చరిత్రలోనే నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతున్నాయని సమాచారం. జెన్-జీ యూత్‌లో ప్రత్యేకమైన కల్ట్ ఫాలోయింగ్ ఉన్న సెన్సేషనల్ డైరెక్టర్, నటుడు తరుణ్ భాస్కర్ ఈ చిత్రానికి మాటలు అందిస్తుండటం విశేషం. ఇది సినిమాకే హైలైట్‌గా నిలవనుంది. 'యానిమల్' లాంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సౌండ్ డిజైన్ అందించిన సచిన్ ఈ సినిమాకు కూడా పనిచేస్తుండటంతో సౌండ్ పరంగానూ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి దక్కనుంది. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కాకరాల ఏమాత్రం ఖర్చుకు వెనకాడకుండా అత్యంత భారీ బడ్జెట్, అత్యాధునిక టెక్నాలజీతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేవలం భారతీయ భాషలలోనే కాకుండా, విదేశీ భాషలలోనూ ఏకకాలంలో విడుదలయ్యేలా ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో విశ్వక్ సేన్‌తో పాటు గాయత్రి భరద్వాజ్, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, 'పుష్ప' ఫేమ్ తారక్ పొన్నప్ప, ప్రజ్ఞ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబర్ 30న థియేటర్లలో సందడి చేయనున్న ఈ 'కల్ట్' సినిమా ప్రేక్షకులకు మునుపెన్నడూ చూడని సరికొత్త అనుభూతిని అందించడం ఖాయమని చిత్ర వర్గాలు వెల్లడిస్తున్నాయి.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737